

సెలవులో డీఈవో

డైట్ ప్రిన్సిపాల్ శ్రీరాంమొండయ్యకు పూర్తి అదనపు బాధ్యతలు

కరీంనగర్ టౌన్, సెప్టెంబరు 11 (ఆంధ్రజ్యోతి): జిల్లా విద్యాశాఖాధికారి చైతన్య జైనీ ఈ నెల 8 నుంచి అక్టోబరు 7వ తేదీ వరకు దీర్ఘకాలిక సెలవులో వెళ్లారు. జిల్లా విద్యాశాఖ అధికారిగా డైట్ ప్రిన్సిపాల్ శ్రీరాం మొండయ్యకు పూర్తి అదనపు బాధ్యతలు అప్పగిస్తూ కలెక్టర్ పమేలా సత్పతి గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. గతంలో కూడా ఇన్‌చార్జి డీఈవోగా పనిచేసిన శ్రీరాంమొండయ్య రెండోసారి డీఈవోగా ఇన్‌చార్జి బాధ్యతలు చేపట్టారు. విధుల్లో చేరిన కొద్ది రోజులకే డీఈవో చైతన్య జైనీ దీర్ఘకాలిక సెలవులో వెళ్లడం చర్చనీయాంశంగా మారింది.

తాత్కాలిక బాణాసంచా దుకాణాలకు దరఖాస్తుల ఆహ్వానం

పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం

కరీంనగర్ క్రైం, సెప్టెంబరు 11 (ఆంధ్రజ్యోతి): దీపావళి సందర్భంగా తాత్కాలిక బాణసంచా విక్రయ కేంద్రాల ఏర్పాటు కోసం వ్యాపారులు ఈ నెల సెప్టెంబర్ 24వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం ఒక ప్రకటనలో తెలిపారు. పూర్తి స్థాయిలో నిబంధనలు, రక్షణ చర్యలు చేపట్టిన వారికే అనుమతులు ఇస్తామని తెలిపారు. బాణసంచా విక్రయాలు జరిపే వ్యాపారులు వివిధ ప్రభుత్వ శాఖల నిరభ్యంతర పత్రాలు పొందిన తర్వాతే దరఖాస్తు సమర్పించాలని తెలిపారు. దరఖాస్తు ఫారంతోపాటు ఆధార్ కార్డు, వారి పదవ తరగతి మెమో, 600 రూపాయల చలాన్‌ను జత చేస్తూ, ఐదు సెట్స్‌ల జిరాక్స్ కాపీలను పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో అందజేయాలని సూచించారు. నిర్ధేశించిన ప్రాంతాల్లో మాత్రమే బాణా సంచా విక్రయాలు జరుపాలన్నారు.

హుజూరాబాద్‌లో భారీ వర్షం



హుజూరాబాద్‌లో చెరువును తలపిస్తున్న రోడ్డు

హుజూరాబాద్, సెప్టెంబరు 11 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో గురువారం రాత్రి పలుచోట్ల భారీ వర్షం కురిసింది. చిగురుమామిడి మండలం ఇందుర్తిలో 207.8 మి.మీ, హుజూరాబాద్ మండలం బోర్నపల్లిలో 197, చిగురుమామిడిలో 161.3, సైదాపూర్ మండలం వెన్కేపల్లిలో 106, శంకరపట్నం మండలం తాడికల్ 103.3, మానకొండూరు మండలం గంగిపల్లి 101 మి.మీ వర్షపాతం నమోదైంది. హుజూరాబాద్ పట్టణంలో రాత్రి 10గంలకు ఒక గంటలో 130 మి.మీ వర్షం కురిసింది. సుమారు రెండు గంటల పాటు నిరంతరంగా వర్షంతో గాంధీనగర్, కాకతీయ కాలనీ, మామిళ్లవాడ, విద్యానగర్, ప్రతాప్ వాడ, బుడగ జంగాల కాలనీల్లో డ్రైనేజీలు నిండిపోయి నీరంతా రోడ్డుపైకి చేరింది. హుజూరాబాద్ ఆర్టీసీ డిపో క్రాస్ సమీపంలో వరంగల్- కరీంనగర్ జాతీయ రహదారిపై వరదనీరు భారీగా చేరడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. విద్యుత్ నిలిచిపోయి ప్రజలు అవస్థలు పడ్డారు.

అటవీశాఖ అమర వీరుల సేవలు మరువలేనివి

డీఎఫ్‌వో సీహెచ్ బాలమణి



అమరవీరుల కుటుంబ సభ్యులను సన్మానిస్తున్న డీఎఫ్‌వో బాలామణి

కరీంనగర్ క్రైం, సెప్టెంబరు 11 (ఆంధ్రజ్యోతి): అటవీశాఖ అమర వీరుల సేవలు చిరస్మరణీయమని డీఎఫ్‌వో సీహెచ్ బాలమణి పేర్కొన్నారు. అటవీశాఖ జాతీయ అమర వీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని కరీంనగర్ జిల్లా అటవీ కార్యాలయంలో గురువారం అటవీ శాఖ అమరవీరులకు ఘనంగా నివాళులర్పించారు. ఉమ్మడి జిల్లాలో దట్టమైన అటవీ ప్రాంతాల్లో విధి నిర్వహణలో భాగంగా అంకితభావంతో పని చేస్తూ స్మగ్లర్ల చేతిలో అమరులైన నరహరి, లక్ష్మీనారాయణ, పద్మారావు ఇతర అమర వీరులను స్మరించుకున్నారు. వారి పేరు చిరస్మరణీయంగా ఉంటుందని డీఎఫ్‌వో బాలమణి పేర్కొన్నారు.అమరవీరుల కుటుంబ సభ్యులైన సరోజ, పుష్పలతలను సన్మానించారు. కార్యక్రమంలో కరీంనగర్, హుజురాబాద్ ఎఫ్ఆర్ఓలు షౌకత్ హుస్సేన్, బుర్రలత, అటవీ శాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఆదమరిస్తే అంతే..



గునుకుల కొండాపూర్ నుంచి జంగపల్లికి వెళ్లే ప్రధాన రహదారిలో బావిలోకి కుంగిన రోడ్డు

దారి పక్కన బావులతో 'మృత్యు' ఘంటికలు

పలుచోట్ల ప్రమాదకరంగా బావులు, కెనాల్స్

అధికారుల నిర్లక్ష్యం.. రక్షణ చర్యలు శూన్యం

జిల్లా వ్యాప్తంగా గ్రామీణ ప్రాంత రోడ్లకు ఆనుకుని చాలా ప్రాంతాల్లో బావులు, పెద్ద పెద్ద కందకాలు ప్రమాదకరంగా ఉన్నాయి. రాజీవ్‌రహదారిపై పలు చోట్ల రోడ్డు పక్కన ప్రమాదకరమైన బావులు ఉన్నాయి. కరీంనగర్-జమ్మికుంట ప్రధాన రహదారిపై మానకొండూర్ నుంచి పచ్చునూర్ వరకు దాదాపు 10 వ్యవసాయబావులు రోడ్డు పక్కనే ప్రమాదకరంగా ఉన్నాయి. మానకొండూర్ నుంచి వేగురుపల్లి వరకు రోడ్డు పక్కన 8 వ్యవసాయ బావులు ప్రమాదకరంగా ఉన్నాయి.

ఎన్ని ప్రాంతాల్లో..

చిగురుమామిడి మండలంలో సీతారాంపూర్- కరీంనగర్ రహదారి పక్కన రెండు చోట్ల, బొమ్మనపల్లి-హుజూరాబాద్ రహదారిలో 3 చోట్ల, నవా పేట-కోహెడ్ దారిలో 2 చోట్ల, సుందరగిరి-హుస్నాబాద్ మార్గంలో 3 చోట్ల రోడ్డు పక్కన ప్రమాదకరంగా వ్యవసాయ బావులు ఉన్నాయి. గన్నేరువరం మండలంలోని గునుకుల కొండాపూర్-జంగపల్లి, గుండ్లపల్లి రహదారిపై 2 చోట్ల రోడ్డును ఆనుకుని వ్యవసాయబావులు చాలా ప్రమాదకరంగా ఉన్నాయి. జిల్లాలోని పలు చోట్ల రహదారి పక్కన వ్యవ సాయబావులు, కాలువలు ప్రమాదకరంగా ఉన్నాయి.

కరీంనగర్ క్రైం, సెప్టెంబరు 11 (ఆంధ్రజ్యోతి): జిల్లా, మండల, రాష్ట్ర రహదారి ఏదైనప్పటికీ దారి పక్కన బావులు, కాలువలు వాహనదారులకు ప్రమాదకరంగా మారాయి. మనుషులతో పాటు కారు, ట్రాక్టర్లు, ద్విచక్రవాహనాలు రోడ్డు పక్కన కాలువలు, బావుల్లో పడిపోతున్నాయి. జిల్లాలో ఇటువంటి ఘటనలు పదికిపైగా చోటుచేసుకోగా అదే సంఖ్యలో ప్రాణాలు కోల్పోయారు. అయినప్పటికీ ఆర్అండ్‌బీ, ఇతర అధికారులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవటంలో తీవ్ర నిర్లక్ష్యం పదర్శిస్తున్నారు. జిల్లాలో గ్రామీణ ప్రాంత రోడ్లు, ప్రధాన రహదారుల పక్కన ఎలాంటి రక్షణ చర్యలు తీసుకోకుండా వదిలేసిన సాగునీటి కాలువలు, బావులు ప్రయాణికుల పాలిట మృత్యుఘంటికలు మోగిస్తున్నాయి. ప్రమాద సంఘటన జరిగిన సమయాల్లో అధికారులు హడావుడి చేసి నియంత్రణ చర్యలు చేపడతామని చెప్పడం మినహా శాశ్వతంగా ఎలాంటి రక్షణ చర్యలు తీసుకోకుండా నిర్లక్ష్యం వ్యవహరిస్తుండటంతో ప్రమాదాలు పునరావృతమవుతున్నాయి. ప్రమాదాలు జరిగిన సమయాల్లో ప్రమాదకరమైన బావుల యజమానులకు నోటీసులు జారీ చేస్తూ వదిలేస్తున్నారు. కొన్ని ప్రాంతాల్లో సాగునీటి కాలువల వద్ద రక్షణ గోడలు, పెన్సింగ్‌లు నిర్మించారు.



గునుకుల కొండాపూర్ నుంచి గుండ్లపల్లికి వెళ్లే ప్రధాన రహదారిలో బావిలోకి కుంగిన రోడ్డు

ప్రమాదకరంగా ప్రయాణం

గత ఆగస్టు 27న వేకువజామున లింగాపూర్ గ్రామానికి చెందిన గాలిపెల్లి ఆంజనేయులు కరీంనగర్ బస్టాండ్‌కు వెళుతుండగా మానకొండూర్ మండలం శ్రీనివాసనగర్ వద్ద రోడ్డు పక్కన ఉన్న వ్యవసాయబావిలో బైక్‌తోసహా పడిపోయి మరణించాడు. చీకటి సమయంలో బైక్ అదుపుతప్పి బావిలో పడగా ఎవరూ గమనించలేదు. వ్యవసాయబావి యజమాని తన బావిలో మృతదేహం చూసి పోలీసులకు సమాచారం అందించాడు. అలాగే కొంత కాలం క్రితం చిగురుమామిడి మండలం చిన్నముల్కనూర్ వద్ద రోడ్డు పక్క బావిలో కారు పడి రిటైర్డ్ ఎస్ఐ పావయ్యనాయక్ దుర్మరణం చెందాడు. రాజీవ్ రహదారి పక్కన అలుగునూర్ వద్ద కాకతీయ కాలువలో కారు అదుపుతప్పి పడిపోగా తండ్రి, కూతురు మృతి చెందారు. 2003లో కరీంనగర్ మండలం కొత్తపల్లి శివారులో కాకతీయ కాలువలో ఒక మారుతి ఓమ్ని బస్ అదుపుతప్పి పడి పోవటంతో ఆరుగురు విద్యార్థులు మృతి చెందారు. ఈ సంఘటన మిగతా 8లో

విద్యార్థులను ఉత్తమ క్రీడాకారులుగా తీర్చిదిద్దాలి

డీవైఎస్‌వో వి శ్రీనివాస్‌గౌడ్

కరీంనగర్ స్పోర్ట్స్, సెప్టెంబరు 11 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులకు సరైన శిక్షణ అందిస్తే ఉత్తమ క్రీడాకారులుగా ఎదుగుతారని జిల్లా యువజన, క్రీడా శాఖ అధికారి వి శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని ప్రాంతీయ క్రీడా పాఠశాలలో నిర్వహించిన జిల్లాస్థాయి వ్యాయామ ఉపాధ్యాయుల సమావేశంలో మాట్లాడారు. ప్రభుత్వం వ్యాయామ ఉపాధ్యాయులకు నూతనంగా ప్రారంభించిన స్కూల్ కాంప్లెక్స్ మీటింగ్‌లను వ్యాయామ ఉపాధ్యాయులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

కార్యక్రమంలో పాఠశాలల క్రీడా సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి బి వేణుగోపాల్, ప్రాంతీయ క్రీడా పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె శ్రీనివాస్, క్రీడా పాఠశాల స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎం సత్యనారాయణ, జిల్లా వ్యాయామ ఉపాధ్యాయ సంఘాల అధ్యక్ష, కార్యదర్శులు బాబు శ్రీనివాస్, ఆడెపు శ్రీనివాస్, అంతటి శంకరయ్య, సీహెచ్ శ్రీనివాస్, డీఆర్‌సీలు ఆర్ న ర్సయ్య, కే సమ్మయ్య, వి శ్రీలత, సీహెచ్ శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా క్రీడా పాఠశాల జూడో హాల్‌లో నిర్వహించిన యోగా విన్యాసాలు అలరించాయి. వ్యాయా మ ఉపాధ్యాయుడు రాజు ప్రదర్శించిన వివిధ యోగాసనాలు ఆకట్టుకున్నాయి.

రోడ్లపై పశువులు తిరగకుండా చూడాలి

కరీంనగర్ టౌన్, సెప్టెంబరు 11 (ఆంధ్రజ్యోతి): నగరపాలక సంస్థ పరిధిలోని అనేక ప్రాంతాల్లో గోజాతి పశువులు యథేచ్ఛగా రోడ్లపై తిరుగు తున్నాయని, యజమానులు వాటిని రోడ్లపై తిరుగకుండా చూడాలని మున్సిపల్ కార్పొరేషన్ వెటర్నరీ ఆఫీసర్ గురువారం ప్రకటనలో కోరారు. రెండు రోజుల్లో పశు వుల యజమానులు వాటిని రోడ్లపై తిరగకుండా చూడాలన్నారు.

యూరియా కొరత కేంద్రం నిర్వాకమే..

- రైతులు లైన్లలో నిలబడటం బాధ కలిగించింది
- ప్లాస్టిక్‌ను నివారించేందుకు మహిళలకు స్టీల్ బ్యాంకులు
- రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్



ఆకునూర్‌లో మహిళలకు స్టీల్ బ్యాంకు సామగ్రి అందజేస్తున్న మంత్రి పొన్నం ప్రభాకర్, కలెక్టర్ పమేలా సత్పతి

సైదాపూర్, సెప్టెంబరు 11(ఆంధ్రజ్యోతి): యూరియా కొరత రావడానికి కారణం కేంద్ర ప్రభుత్వమేనని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. గురువారం మంత్రి పొన్నం ప్రభాకర్ సైదాపూర్ మండలంలో పర్యటించి పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు. నలరామయ్యపల్లిలో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ భవనం, మహిళా సంఘాలకు స్టీల్ బ్యాంకు సామగ్రి, ఆకునూర్‌లో కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో డార్మెటరీ హాల్, ఓపెన్ జిమ్ ప్రారంభించారు. మహిళా సంఘాలకు స్టీల్ బ్యాంకు సామగ్రి పంపిణీ చేశారు. వెంకటేశ్వర్లపల్లి, సోమారం గ్రామ పంచాయతీ పరిధిలోని బూడిదపల్లి గ్రామంలో ఓపెన్ జిమ్‌లు ప్రారంభించారు. ఎక్లాస్‌పూర్‌లో నూతన గ్రామ పంచాయతీ భవనం ప్రారంభించి, మహిళలకు స్టీల్ బ్యాంకు సామగ్రి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ రాష్ట్రంలో యూరియా కొరత ఉన్నది వాస్తవమేనన్నారు. కొన్ని నిజాలు ఒప్పుకోక తప్పదన్నారు. రైతులు లైన్లో నిలబడితే బాధే సిందని అన్నారు. యూరియా కొరతపై స్థానిక ఎమ్మెల్యేగా బాధ్యత వహిస్తున్నానన్నారు. యూరియా కొరతపై ప్రతి రోజు కలెక్టర్‌తో మాట్లాడుతున్నానన్నారు. రైతులకు సరిపడా యూరియా తెచ్చేందుకు అన్ని ప్రయత్నాలు చేస్తున్నామన్నారు.

కేంద్రం నుంచి రాష్టానికి పరిపడా యూరియా రాకపోవడం వల్ల కొరత ఏర్పడుతున్నదన్నారు. ప్లాస్టిక్‌ను నివారిం చేందుకు మహిళా సంఘాలకు స్టీల్ బ్యాంకులను పంపిణీ చేస్తున్నామ న్నారు. అన్ని గ్రామాలలో ఓపెన్ జిమ్‌లు ఏర్పాటు చేస్తు న్నామన్నారు. ఇందిరమ్మ ఇళ్లతో పేద ప్రజల కల సాకారమైందన్నారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, అదనపు కలెక్టర్ లక్ష్మీ కిరణ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దొంత సుధాకర్, వెన్కేపల్లి సింగిల్‌విండో అధ్యక్షుడు కొత్త తిరుపతిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు గుండారపు శ్రీనివాస్, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రాజ్‌కుమార్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు నాయకులు పాల్గొన్నారు.

అమరవీరుల స్మృతివనం ఏర్పాటు చేయాలి

- సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకట్‌రెడ్డి
- తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాలు ప్రారంభం

భగత్‌నగర్, సెప్టెంబరు 11(ఆంధ్రజ్యోతి): అమరవీరుల పేరుతో ప్రభుత్వం స్మృతివనం ఏర్పాటు చేయాలని సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకట్‌రెడ్డి డిమాండ్ చేశారు. తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాలు కరీంనగర్‌లో ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటలో అసువులు బాసిన అమరవీరుల కోసం హైదరాబాద్‌లో స్మృతివనాన్ని ఏర్పాటు చేయాలన్నారు. సాయుధ రైతాంగ పోరాటాన్ని వక్రీకరిస్తే బీజేపీకి ప్రజలే తగిన గుణపాఠం చెప్పక తప్పదన్నారు.

దేశానికి స్వాతంత్ర్యం 1947 ఆగస్టు 15న వచ్చినా హైదరాబాద్ (తెలంగాణ)రాష్ట్రానికి స్వాతంత్ర్యం రాలేదన్నారు. నిజాం పరిపాలన అంతం కోసం సాయుధ రైతాంగ పోరా టానికి బద్దం ఎల్లారెడ్డి, రావినారాయణరెడ్డి, ముఖ్దుం మొయునుద్దీన్‌లు పిలుపునిచ్చారన్నారు. కమ్యూనిస్టులు చేస్తున్న ఉద్యమం ఉధృతం కావ డంతో ఆనాటి కేంద్ర ప్రభుత్వంతో చర్చలు జరిపి 1948 సెప్టెంబరు 17న హైదరాబాద్ సంస్థానాన్ని దేశంలో విలీనం చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్, అందెస్వామి, పొనగంటి కేదారి, కసిరెడ్డి మణికంఠరెడ్డి, కొయ్యడ సృజన్‌కుమార్, కసిరెడ్డి సురేందర్ రెడ్డి, బ్రామండ్లపల్లి యుగేందర్ పాల్గొన్నారు.

నగరంలో భారీ బైక్ ర్యాలీ

తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వారోత్సవాల్లో భాగంగా సీపీఐ నాయకులు నగరంలో భారీ బైక్‌ర్యాలీ నిర్వహించారు. సెప్టెంబరు 11 నుంచి 17 వరకు నిర్వహించనున్న వారోత్సవాల్లో భాగంగా కోతిరాంపూర్‌లోని తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి పిలుపునిచ్చిన అగ్రనేతల్లో ఒకరైన బద్దంఎల్లారెడ్డి విగ్రహానికి చాడ వెంకట్ రెడ్డితో పాటు, పంజాల శ్రీనివాస్ పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం నగరంలోని బద్దం ఎల్లారెడ్డి విగ్రహం నుంచి సీపీఐ కార్యాలయం, కమాన్, బస్టాండ్, తెలంగాణచౌక్, వెంకటేశ్వర దేవాలయం ముందు అనభేరి విగ్రహం వరకుబైక్ ర్యాలీ నిర్వహించి విగ్రహానికి పూల మాల వేసి నివాళులర్పించారు.



ర్యాలీ నిర్వహిస్తున్న సీపీఐ నాయకులు, పాల్గొన్న చాడ వెంకట...

బహిరంగ ప్రకటన

ICICI Bank నమోదిత కార్యాలయం : ICICI బ్యాంక్ టవర్, చక్లి సర్కిల్ సమీపాన, పాత పద్రా రోడ్, వడోదర - 390007
కార్పొరేట్ కార్యాలయం : ICICI బ్యాంక్ టవర్స్, బాంద్రా-కుర్లా కాంప్లెక్స్, ముంబాయి 400051.

బంగారం ఇ-వేలం సహిత ఆహ్వాన ప్రకటన

ICICI బ్యాంక్ లిమిటెడ్ ("ICICI బ్యాంక్") నుండి వారిచే వినియోగించబడిన బంగారు ఆభరణాలపై రుణవసతి ("వసతి")గా పొందిన వారి బకాయి మొత్తములను తిరిగి చెల్లించవలసినదిగా దిగువ పేర్కొనబడిన రుణగ్రహీతలకు నోటీసులు జారీ చేయబడినవి. తమ బకాయిలను తిరిగి చెల్లించటలో విఫలమైనందున, తప్పనిసరి పరిస్థితిలో సెప్టెంబర్ 22, 2025న తనఖా చేయబడిన బంగారు ఆభరణములకు మేము ఇ-వేలము నిర్వహించునున్నాము. ముందస్తు సమాచారం లేకుండా ఖాతాను తొలగించు / ఇ-వేలము తేదీని మార్చు హక్కును ICICI బ్యాంక్ కలిగియున్నది. వేలము ఆన్‌లైన్ ద్వారా మ.12.30 గం. నుండి మ.3.30 గం.ల మధ్య https://gold.samil.in లో నిర్వహించబడును. సవివర నియమ నిబంధనల కొరకు దిగువ ఇచ్చిన వెబ్‌సైట్‌కు లాగిన్ అవ్వండి. రుణగ్రహీత మరణించినచో న్యాయవారసులకు అన్ని నిబంధనలు వర్తిస్తాయి.

రుణ ఖాతా నం.	ఖాతాదారు పేరు
శాఖ పేరు: ఆరేపేట	
220062000939	మెరుగు రాజు
220062001807	పిట్ల అక్షయ
శాఖ పేరు: ఆర్మూర్	
069562009731	గడ్డి రాములు
069562012769	గురడి రాజేశ్వర్
069562012782	గుండేటి చిన్నా రెడ్డి
శాఖ పేరు: బాచుపల్లి	
279957000103	చంద్రశేఖర్ సిరిగిడి
279962002384	నిడుమోలు సాయి విశ్వనాథ్
279957000254	పల్లా హేమంత్ రెడ్డి
శాఖ పేరు: భైంసా	
395562003594	చిల్లి రాజు
395562006257	జోగాన్ ప్రతీక్ష
శాఖ పేరు: బోధన్	
376962007148	బిక్కిన సత్తి బాబు
శాఖ పేరు: బోయిన్‌పల్లి	
761262002834	కిరణ్‌కుమార్ ఆర్రోళ్ల
761262002029	మంద చిన జంగయ్య
శాఖ పేరు: చంద్రంపేట	
220162001358	సుదామల్ శ్రీకాంత్
శాఖ పేరు: చెల్గల్	
220262000715	[illegible]
220257000013	ఇప్పల ప్రేమలత
శాఖ పేరు: గజ్వేల్	
774162000546	సయ్యద్ ఆబిద్
774162001114	పెద్ద నర్సిములు
శాఖ పేరు: ఘట్కేసర్	
179362007165	చిలుకూరి భావన
శాఖ పేరు: గోదావరిఖని	
068262009560	పోతుగంటి కుమార్
శాఖ పేరు: హుస్నాబాద్	
787557000197	బొమ్మ సంపత్
శాఖ పేరు: హైదరాబాద్- బహదూర్‌పురా	
736262000617	మొహమ్మద్ నసీర్ ఉద్దీన్
శాఖ పేరు: హైదరాబాదు- డెయిరీ ఫామ్ రోడ్	
483457000016	బి రాజశేఖరం
483457000026	బి రాజశేఖరం
శాఖ పేరు: హైదరాబాద్ - కెపిహెచ్‌బి కాలనీ	
434762000869	అంజలి కుమారి సిన్హా
శాఖ పేరు: హైదరాబాద్- మోతీ నగర్	
236662002901	అబ్దుల్ హఫీజ్
శాఖ పేరు: హైదరాబాద్- నానక్‌రామ్‌గూడ	
721262000457	పార్వతి జోగి
శాఖ పేరు: హైదరాబాద్-రాయదుర్గం	
444457000033	కొమ్మ శివలలిత
శాఖ పేరు: హైదరాబాద్- అబిడ్స్	
041062006374	రితేష్ వర్మ
041062006388	అనురాగ్ అగర్వాల్
శాఖ పేరు: హైదరాబాద్- అల్వాల్	
111757000043	సందీప్ రెడ్డి వంగ
శాఖ పేరు: హైదరాబాద్- ఫిలింనగర్	
111962002981	ఎస్.వి.ఆర్ ఎక్స్ మూవర్స్
111905002274	బి బాలనాగులు
శాఖ పేరు: హైదరాబాద్- హస్తినాపూర్	
386662002211	బందారు శ్రీకాంత్ రెడ్డి
శాఖ పేరు: హైదరాబాద్- హయత్ నగర్	
238462001788	వడలవాడ హిమబిందు శ్రీ స్నేహ

రుణ ఖాతా నం.	ఖాతాదారు పేరు
శాఖ పేరు: హైదరాబాద్ - కూకట్‌పల్లి	
631262037336	ఎంపిపి సుధాకర్
631257002878	కొండ అశోక్ కుమార్
631262036934	గుండ్లపల్లి అఖిలాష్
శాఖ పేరు: హైదరాబాద్ - మాధాపూర్	
004062030239	ఉత్సవ్ ఉమాంగ్
004057000989	కూటూరు కొబిల్లు రెడ్డి
శాఖ పేరు: హైదరాబాద్ - మలక్‌పేట్	
059662003005	షేక్ పర్వీన్
059662003003	ఓమ్‌ప్రకాష్ బెనివాల్
శాఖ పేరు: హైదరాబాద్ - నల్లకుంట	
037062008375	జువేరియా ఖాన్
శాఖ పేరు: హైదరాబాద్ - పద్మారావునగర్	
112362001984	మల్లికార్జున్ చింతల
శాఖ పేరు: హైదరాబాద్ - పంజాగుట్ట	
020262009240	ఎస్ నిఖిల్ గౌడ్
020262009244	ఎస్ నిఖిల్ గౌడ్
శాఖ పేరు: హైదరాబాద్ - సంజీవరెడ్డి నగర్	
007562021380	మంగిన శ్రీలక్ష్మి దుర్గసాయి లత
శాఖ పేరు: హైదరాబాద్ - శేరిలింగంపల్లి	
131762003354	ఎన్ నరేష్
శాఖ పేరు: హైదరాబాద్ - తెలంగాణ ఫుడ్స్	
772162000180	అవిడి చంద్రమౌళి
శాఖ పేరు: హైదరాబాద్ - టోలిచౌక్	
112462002075	మొహమ్మద్ వసీయుద్దీన్
112462001510	గుంటుపల్లి మహేష్
శాఖ పేరు: జగిత్యాల	
280862007075	మెడపట్ల లలిత
280862009039	[illegible]
శాఖ పేరు: జనగాం	
070357000107	ముజీబ్‌రహమాన్ మొహమ్మద్
శాఖ పేరు: కరీంనగర్	
043862007776	మధు నుండె
శాఖ పేరు: కరీంనగర్ - కోతిరాంపూర్	
240062001531	దీకొట్ల శ్యామ్‌సుందర్
శాఖ పేరు: కరీంనగర్ - మంకమ్మతోట	
130762003449	అబ్దుల్ జలీల్ అహ్మద్
శాఖ పేరు: కీరంనగర్ - రేకుర్తి	
596857000034	బేతి సుధాకర్ రెడ్డి
శాఖ పేరు: ఖార్మానా	
630862161221	పి కుమార్
శాఖ పేరు: కోకనవానిపల్లి	
222262001158	రాచాల కళ్యాణిరెడ్డి
శాఖ పేరు: లాడునూర్	
286457000008	[illegible]
శాఖ పేరు: మాధాపూర్	
220762000746	ఐడిగొట్టు శంకర్
220762001071	ఐడిగొట్టు శంకర్
శాఖ పేరు: మహబూబాబాద్	
750162004029	తల్లాడ కృష్ణ మోహన్
శాఖ పేరు: మహబూబ్‌నగర్	
068962031931	చన్నారం చంద్రశేఖర్
068962032831	ఎండి సాదిక్ బేగ్
శాఖ పేరు: మణికొండ - తెలంగాణ	
322262002911	ముప్పిరిశెట్టి శివ శంకర్

రుణ ఖాతా నం.	ఖాతాదారు పేరు
శాఖ పేరు: మంథని	
771962000170	మేకల నాగార్జున
శాఖ పేరు: మెదక్	
069057000305	నాయిని శ్రీనివాస్
069062023505	మల్యాల సతీష్
069062025111	సిహెచ్ కిష్టయ్య
069062025152	గుర్రంల మల్లేశం
శాఖ పేరు: మేడ్చల్	
279862002139	సురేష్ కుమ్మరి
శాఖ పేరు: మిర్యాలగూడ	
280662008630	బొల్లెద్దు సతీష్
శాఖ పేరు: మొకిలా	
236762001225	హనుమంత రావు బొర్రా
శాఖ పేరు: ముధోల్- ఆంధ్రప్రదేశ్	
204562005594	పిండి చంపత్ రావు
శాఖ పేరు: నందిగ్రామ్	
223262002603	పోచయ్య కుమ్మరి
223262002851	గొల్ల నాగులు
శాఖ పేరు: నర్సంపేట	
092162032249	అనిల్ కందికొండ
092162037820	చెన్నయ్య గట్టి
శాఖ పేరు: నారాపూర్	
223357000108	మద్దుల శ్రీనివాస్ రెడ్డి
223362001315	చింతల నవీన్
శాఖ పేరు: నిర్మల్	
153362014463	మహ్మద్ హలీమ్ అహ్మద్
శాఖ పేరు: పెద్దపల్లి	
068362007887	బి రాజేందర్
శాఖ పేరు: రామచంద్రాపురం- మెదక్	
279562001846	మన్నె భూమేశ్వర్
శాఖ పేరు: సాలక్‌పూర్	
286562001493	చొప్పరి సత్యనారాయణ
286562001876	నందన బోయిన పద్మ
286562002099	నలగొప్పుల ప్రవంతి
శాఖ పేరు: షాద్‌నగర్	
379962005022	రమారి రాధిక
శాఖ పేరు: సిద్దిపేట	
069162021895	కొలుపుల కనకవ్వ
శాఖ పేరు: సింగపూర్	
221157000035	పెండ్యాల అఖిల్ రెడ్డి
221162001721	వేల్పుల భూపేందర్
శాఖ పేరు: తాండూరు	
379862008639	పి ఆరుణ్ కుమార్
శాఖ పేరు: వికారాబాద్	
395862001093	మాణిక్యం ఒంటెల
395862003881	ముదావత్ లక్ష్మీ
శాఖ పేరు: వనపర్తి	
131162019140	దర్గావత్ గోపాల్
131162024447	గుజ్జుల కృష్ణయ్య
శాఖ పేరు: వరంగల్- కాజీపేట రోడ్డు	
230362003892	మహ్మద్ యాకూబ్ అలీ
శాఖ పేరు: జహీరాబాద్	
083662016564	యర్రోల ఆనంద్
శాఖ పేరు: కైకలూరు- ఆంధ్రప్రదేశ్	
377457000020	పొటూరు హేమంత్
శాఖ పేరు: కర్నూలు- తిలక్ నగర్	
465362000253	ఎం మహేష్
శాఖ పేరు: మాహౌ	
103662003466	సంధ్య చేతన్
శాఖ పేరు: రాయచూర్- శక్తి నగర్	
143062001748	రమేష్ ఆర్

తేది: 12.09.2025
ప్రదేశము: హైదరాబాద్, మేడ్చల్-మల్కాజిగిరి, రంగారెడ్డి, వికారాబాద్, నల్గొండ, వరంగల్, హనుమకొండ, జనగాం, మెదక్, సంగారెడ్డి, పెద్దపల్లి, భద్రాద్రి (కొత్తగూడెం), కరీంనగర్, జగిత్యాల, జోగులాంబ (గద్వాల్), మహబూబ్ నగర్, నాగర్‌కర్నూల్, వనపర్తి, నిజామాబాద్, మహబూబాబాద్, నిర్మల్, రాజన్న (సిరిసిల్ల), సిద్దిపేట, యాదాద్రి భువనగిరి
సం/- అధీకృత అధికారి ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్ తరపున

ఆంధ్రజ్యోతికి 23వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
విద్యార్థుల భవిష్యత్తే.. మాకు శ్రీరామ రక్ష.. విద్యార్థుల నమ్మకానికి ప్రతిరూపం... మాతృశ్రీ
మాతృశ్రీ
డిగ్రీ & పి.జి కాలేజి
(శాతవాహన యూనివర్శిటీ అనుబంధం - కో ఎడ్యుకేషన్)
M.Com(P.G) అడ్మిషన్లు జరుగుచున్నవి
విద్యానగర్, హుజూరాబాద్, జిల్లా కరీంనగర్
సెల్: 9849161881, 9490126565, 9440514629

Govt of Telangana
HANDLOOMS & TEXTILES DEPARTMENT
Invitation
Cordially invites your gracious presence on the occasion of
INAUGURATION OF THE
SPECIAL HANDLOOM EXPO-2025
(Handloom Expo-cum-Sale)
Sponsored by:
Development Commissioner for Handlooms Ministry of Textiles, Govt. of India New Delhi.
Venue: S.R.R. Kalyanamandapam, Karimnagar.
Date & Time: 12.09.2025 at 6.00 pm

Inauguration of the Expo:
Sri Bandi Sanjay Kumar Garu
Hon'ble Minister of State for Home Affairs, Govt of India, Hon'ble M.P., Karimnagar

Stalls Inauguration:
Sri Tummala Nageshwara Rao Garu
Hon'ble Incharge Minister of Karimnagar Dist and Hon'ble Minister for Agriculture, Marketing Co-operation and Handlooms and Textiles, Govt of Telangana

Jyothi Prajvalana:
Sri Ponnam Prabhakar Garu
Hon'ble Minister for BC welfare, Transport Govt of Telangana.

Special Invitee:
Sri Duddilla Sridhar Babu Garu
Hon'ble Minister for Information Technology, Electronics & Comunication, Industries and Commerce and Legislative Affairs, Govt of Telangana

Guests of Honour:
Sri T. Bhanu Prasad Rao Garu, Hon'ble MLC
Sri L. Ramana Garu, Hon'ble MLC
Sri Chinnamile Anji Reddy Garu, Hon'ble MLC
Sri Malka Komaraiah Garu, Hon'ble MLC
Sri Gangula Kamalakar Garu, Hon'ble MLA, Karimnagar
Sri Dr. Kavvampally Satyanarayana Garu, Hon'ble MLA Manakondur
Sri Medipally Sathyam Garu, Hon'ble MLA, Choppadandi
Sri P. Koushik Reddy Garu, Hon'ble MLA, Huzurabad

Special Invitees:
Smt. Shailaja Ramaiyer, I.A.S., Commissioner of Handlooms and Textiles & A.E.Ps., T.G., Hyderabad.
Smt. Pamela Satpathy, I.A.S., Collector & Dist. Magistrate, Karimnagar.
Sri Arun Kumar, Deputy Director, Weavers Service Centre, Ministry of Textiles, Govt. of India, Hyderabad (Office Incharge)
Sri K. Jaya Rao, Regional Deputy Director (H&T), Warangal

Period of Exhibition
12.09.2025 to 25.09.2025
(10.00 AM to 9.00 PM) (Including all holidays)

Organized by
Commissioner of Handlooms and Textiles & AEPS, T.G., Hyderabad.
Conducted by
Assistant Director of Handlooms & Textiles, Karimnagar.

ఆంధ్రజ్యోతి CLASSIFIEDS

పాస్‌పోర్ట్ పోయినది
★ KARNE MALLA REDDY S/O. KARNE RAJA REDDY H.NO. 3-14, MORAPALLY VILLAGE OF JAGTIAL RURAL MANDAL OF JAGTIAL DIST (T.G) గారికి సంబంధించిన పాస్‌పోర్టు నెం. B 8801495 గలది. జగిత్యాల నుండి హైదరాబాద్‌కి వెళ్తుండగా ఎక్కడో పడిపోయినది. దొరికినవారు ఇవ్వగలరు. సెల్ : 91825 56163
AJK- 238548

ఒరిజినల్ డాక్యుమెంట్ పోయినవి
★ నేను కటకం సుజాత భర్త : మురళి, నివాసం : ఇ.నెం. 2-107/1, గ్రా : మన్నేగూడెం, మం: మేడిపల్లి, జిల్లా: జగిత్యాలకు చెందిన ఒరిజినల్ లింక్ డాక్యుమెంట్ నెం. 233/2001, 247/2004 తేది : 28-01-2004, తేది :12-08-2025 రోజున ఇంటి నుండి కోరుట్ల బస్టాండ్ దగ్గరల్లో ఉన్న జిరాక్స్ సెంటర్‌కు బైక్‌పై వెళ్తుండగా ఎక్కడో పడిపోయినవి. దొరికినవారు సంప్ర : అడెప్పు విరోర్, సెల్ : 9440461401
AJK-250507

3+2 స్కీం కలదు

WANTED
★ Wanted Investers for a Leading Coropate Comapany for District Franchise earn thirty Lakhs per annum for 5 Years Cont : 9963364794, 7702805174
AJW-243425

పాఠకులకు ముఖ్య గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధంలేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా / ఇతరత్రా నమ్మించబడిన / క్లెయిమ్స్‌కు, దట్టి వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/ యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు.
పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.
మేనేజర్ - ఏడివిటి

ఆంధ్రజ్యోతి ప్రకటనలకై సంప్ర : 99854 11174
ఆంధ్రజ్యోతిలో క్లాసిఫైడ్ ప్రకటనలకై సంప్రదించండి
కరీంనగర్ :- సెల్ : 9703618691, 99854 10640
జగిత్యాల, మెట్‌పల్లి :- సెల్ : 99854 11262
వేములవాడ, సిరిసిల్ల :- సెల్: 99854 11063

యువతి ఆత్మహత్య

జగిత్యాలరూరల్, సెప్టెంబరు 11 (ఆంధ్రజ్యోతి): జగిత్యాల మండలం ధరూర్ గ్రామానికి చెందిన దివ్య(26) అనేయువతి బావిలో దూకి బలవన్మరనానికి పాల్పడింది. జగిత్యాలరూరల్ ఎస్సై సధాకర్ తెలిపిన వివరాల ప్రకారం దివ్య కొన్నిరోజులుగా మతిస్థిమితం సరిగ్గా లేక బాధపడు తోంది. ఇదే క్రమంలో గురువారం బహిర్భూమికి వెళ్తున్నానని ఇంట్లో చెప్పి వెళ్లిన దివ్య తిరిగి ఇంటికి రాకపోవడంతో కుటుంబసభ్యులు ఆమె కోసం వెతికారు. గ్రామశివారులో గల బావిలో దివ్య పడి ఉండడాన్ని బంధువులు గమనించారు. హుటాహుటిన జగిత్యాల ఆస్పత్రికి తరలించే క్రమంలో పరిస్థితి విషమించి దివ్య మృతిచెందింది. దివ్యతండ్రి లక్ష్మీరాజం ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సధాకర్ తెలిపారు.

అప్పుల బాధ భరించలేక ఒకరి బలవన్మరణం


తిరుపతి (ఫైల్)

రామడుగు, సెప్టెంబరు 11 (ఆంధ్రజ్యోతి): అప్పుల బాధ భరించలేక వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన రామడుగు మండలం మోతె గ్రామంలో గురువారం జరిగింది. స్థానిక ఎస్ఐ రాజు కథనం ప్రకారం.. మోతె గ్రామానికి చెందిన బత్తిని తిరుపతి(42) తన భార్యతో కలిసి కరీంనగర్‌లో వావిలాపల్లిలో 6నెలల నుంచి కూలిపనిచేస్తూ జీవిస్తున్నాడు. గతంలో తిరుపతి కరీంనగర్‌లో రియల్‌ఎస్టేట్ వ్యాపారం చేసి నష్టపోయి అప్పులపాలయ్యాడు. అప్పులు తీరే పరిస్థితి కనిపించకపోవడంతో తిరుపతి మోతె వచ్చి ఇంట్లో దూలానికి ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతుడు తిరుపతి భార్య బత్తిని మనోజ ఫిర్యాదు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

గుండెపోటుతో ఒగ్గు కళాకారుడి మృతి


రాజు (ఫైల్)

హుజూరాబాద్ రూరల్, సెప్టెంబరు 11 (ఆంధ్రజ్యోతి): మండలంలోని రంగాపూర్ గ్రామానికి చెందిన ఒగ్గు కళాకారుడు చెవుల రాజు(40) గుండె పోటుతో మృతిచెందాడు. గురువారం ఉదయం తనఇంటివద్ద ఉన్న సమ యంలో రాజుకు ఒకసారిగా తీవ్రమైన గుండెపోటు వచ్చింది. కుటుంబ సభ్యులు వెంటనే 108కు సమాచారం అందించారు. అంబులెన్స్ సిబ్బంది హుజూరాబాద్ ఏరియా ఆసుపత్రికి తరలించగా, పరీక్షించిన వైద్యులు రాజు అప్పటికే మృతి చెందాడని తెలిపారు. 15సంవత్సరాలుగా రాజు ఒగ్గు కథలకు ప్రాణం పోశాడు. ఆయన తన కళాప్రదర్శనలతో ఈ ప్రాంతంలో గొప్ప గుర్తింపు పొందారు. కథలు చెప్పడంలో ఆయనకు ప్రత్యేకమైన శైలి ఉంది. ఆయన మృతిని గ్రామ స్థులు జీర్ణించుకోలేకపోతున్నారు.

రోడ్డు ప్రమాదంలో ఐకేపీ సీసీ మృతి


రవికుమార్ (ఫైల్)

పెగడపల్లి, సెప్టెంబరు 11 (ఆంధ్రజ్యోతి) : పెగడపల్లి మండలం నందగిరి శివారులో గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఐకేపీ సీసీ కొత్తూరి రవికుమార్(51) మృతిచెందాడు. నామాపూర్ గ్రామానికి చెందిన రవికుమార్ మండలంలోని అయిత్‌పల్లి, నందగిరి గ్రామాల పరిధిలో ఐకేపీ సీసీగా విధులు నిర్వహిస్తున్నారు. గురువారం ఉదయం అయిత్‌పల్లిలో మహిళా సంఘాలతో సమావేశం నిర్వహించి ద్విచక్ర వాహనంపై మండల కేంద్రానికి తిరిగి వస్తుండగా నందగిరి పెద్దమ్మ స్టేజి సమీపంలో కోతి అడ్డు రావడంతో సడన్ బ్రేక్ వేయగా కిందపడిపోయాడు. తీవ్ర గాయాలైన రవికుమార్‌ను కరీంనగర్ ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గ మధ్యలో మృతిచెందాడు. మృతుడికి భార్య, ఇద్దరు కూతుళ్లు ఉన్నారు. పోలీసులు కేసు నమోదు చేశారు.

పశువుల మేతకు వెళ్లి..
కాలు జారి బావిలో పడి..ఒకరి మృతి


మల్లేశం (ఫైల్)

ధర్మారం, సెప్టెంబరు 11 (ఆంధ్రజ్యోతి): పశువుల కోసం గడ్డి కోయడానికి వెళ్లి ప్రమాదవశాత్తు కాలుజారి బావిలో పడి మృతిచెందిన సంఘటన పెర్కపల్లిలో చోటు చేసుకుంది. మండలంలోని బంజేరుపల్లి గ్రామానికి చెందని గుండేటి మల్లేశం(43) మూడేళ్లుగా పెర్కపల్లిలో ఉంటూ ఆటో నడుపుతూ జీవిస్తున్నాడు. గురువారం ఉదయం పదిగంటల సమయంలో ఇంటి వద్ద పెంచుతున్న పశువుల కోసం గ్రామశివారులో గడ్డి కోయడానికి వెళ్లాడు. ఈ క్రమంలో బత్తుల రాజమల్లవ్వ బావి గట్టున గడ్డి కోస్తుండగా ప్రమాదవశాత్తు కాలు జారి బావిలో పడ్డాడు. ఈత రాక మునిగి చనిపోయాడు. మల్లేశం ఎంతకూ ఇంటి రాకపోవడంతో అనుమానం వచ్చిన భార్య లత అతన్ని వెతుక్కుంటూ వెళ్లిచూడగా బావిలో మల్లేశం మృతదేహం కనిపించింది. ఎస్ఐ ప్రవీణ్ కుమార్ సంఘటన స్థలానికి చేరుకొని ప్రమాదవివరాలను తెలుకున్నారు. అనంతరం మృతదేహాన్ని పోస్‌మార్టం నిమిత్తం కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతుడికి కుమార్తె మానస, కుమారుడు లక్ష్మన్ ఉన్నారు. మల్లేశం భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

ఎస్సీ హాస్టల్లో నార్కోటిక్ డాగ్‌తో తనిఖీలు

శంకరపట్నం, సెప్టెంబరు 11 (ఆంధ్రజ్యోతి): శంకరపట్నం మండలం కేశవపట్నం ఎస్సీహాస్టల్లో బుధవారం రాత్రి పోలీసులు, ఎక్సైజ్‌శాఖ ఆధ్వర్యంలో నార్కోటిక్ డాగ్‌తో తనిఖీలు చేపట్టారు. హాస్టల్ విద్యార్థులతో సమావేశం ఏర్పాటుచేసి మాదకద్రవ్యాలతో కలిగే అనర్థాలపై ఎస్ఐ శేఖర్‌రెడ్డి అవ గాహన కల్పించారు. కార్యక్రమంలో ఎక్సైజ్‌శాఖ ఎస్సై రెహమ తుల్లా, హాస్టల్ వార్డెన్ రాజు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఇద్దరిపై డ్రంకెన్ డ్రైవ్ కేసు

వీర్నపల్లి(ఎల్లారెడ్డిపేట), సెప్టెంబరు 11 (ఆంధ్రజ్యోతి): వీర్నపల్లి గ్రామశివారులోని ప్రధాన రహదారిపై ఎస్ఐ లక్ష్మణ్ ఆధ్వర్యంలోని పోలీసులు గురువారం రాత్రి డ్రంకెన్ డ్రైవ్ తనిఖీలు చేపట్టారు. ప్రతి వాహనాన్ని ఆపి బ్రీత్ ఎనలైజర్ ద్వారా పరీక్షించారు. మద్యం తాగి వాహనాలు నడిపిన ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు చేశామని ఎస్ఐ లక్ష్మణ్ వివరించారు. మద్యంతాగి వాహనాలు నడిపితే కేసులు తప్పవని ఆయన హెచ్చరించారు.

గుంతలమయంగా రోడ్డు

● ఇబ్బందుల్లో వాహనదారులు ● పట్టించుకోని అధికారులు


మర్రిగడ్డలో వంతెన వద్ద రోడ్డుపై ఏర్పడిన గుంతలు

చందుర్తి, సెప్టెంబరు 11 (ఆంధ్రజ్యోతి): చందుర్తి మండలం మర్రిగడ్డ గ్రామంలోని ఎల్లమ్మ ఆలయం సమీపంలోని వంతెన వద్ద రోడ్డుపై గుంతలు పడి వాహనదారులు, ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. ఇటీవల కురిసిన వర్షాలకు రోడ్డు పై నీరు నిలిచి గుంతలు ఏర్పడ్డాయి. కోరుట- వేములవాడ ప్రధాన రహదారి కావడంతో ప్రతిరోజు వేములవాడ పుణ్యక్షేత్రానికి వివిధ వాహనాల్లో వందలాది భక్తులు తరలివస్తుంటారు. రోడ్డుపై పెద్దపెద్ద గుంతలు ఉండడంతో ద్విచక్రవాహన దారులు ప్రమాదాలకు గురవుతున్నారు. వంతెన దిగి రాగానే గుంతలు రాత్రివేళలో ఏర్పడక పోవడంతో వాహన దారులు ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికే చాలా మంది వాహనదారులు ప్రమాదాలకు గురై ఆస్పత్రి పాలయ్యారని గ్రామస్థులు తెలిపారు. గతంలో గ్రామంలోని కొంతమంది యువకులు మట్టితో గుంతలను పూడ్చి వేశారు. రోడ్డుపై గుంతలు పడకుండా అధికారులు చర్యలు చేపట్టాలని వాహనదారులు, గ్రామస్థులు కోరుతున్నారు.

గుంతలతో ఇబ్బందులు పడుతున్నాం..
కుసుంబ జనార్ధన్, ఎనగల్



మర్రిగడ్డ నుంచి వేములవాడ వరకు వరకు ఉన్న బీటీ రోడ్డు పలుచోట్ల గుంతలమయంగా మారడంతో రోడ్డు వేళ్లేందుకు నిత్యం నరకం అనుభవిస్తున్నాం. రోడ్డు అధ్వా నంగా మారినా మరమ్మతుకు మాత్రం ఎవ రూ పట్టించుకోవడం లేదు.

మరమ్మతులు చేపట్టాలి..
చిర్రం తిరుపతి చందుర్తి



మర్రిగడ్డలో ఎల్లమ్మ ఆలయ సమీపంలో రోడ్డుకు అధికారులు వెంటనే మరమ్మతు పనులు చేపట్టాలి. వంతెన నుండి కిందికి దిగగానే రోడ్డు పూర్తిగా చెడిపోయింది. ఈ రోడ్డుపై వెళ్లాలంటే జంకుతున్నాం. రోడ్డుపై గుంతలు ఏర్పడండవతో వాహనదారులు కిందపడి గాయాలపాలవుతున్నారు.

పెన్షనర్ సంఘాలకు గుర్తింపు ఇవ్వాలి


మాట్లాడుతున్న హరి అశోక్ కుమార్

జగిత్యాల అర్బన్, సెప్టెంబర్ 11 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం పెన్షనర్‌ల సమస్యలపై చర్చించేందుకు పెన్షనర్ సంఘాలకు జాయింట్ స్టాఫ్ కౌన్సిల్‌లో పాల్గొనడానికి గుర్తింపు ఇవ్వాలని తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ ప్రభుత్వాన్ని కోరారు. గురువారం జగిత్యాల జిల్లా కేంద్రంలో విలేఖరులతో మాట్లాడుతూ 2014లో బీఆర్ఎస్ ప్రభుత్వం రద్దు చేసిన ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలకు గుర్తింపు ఇవ్వడంతో పాటు జాయింట్ కౌన్సిల్ ఏర్పాటు చేసినందుకు ఈ సందర్భంగా ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పిసి హన్మంత్ రెడ్డి, కోశాధికారి గౌరిశెట్టి విశ్వనాథం, బొల్లం విజయ్ కుమార్, వెల్మల ప్రకాశ్ రావు, డిండిగాల విఠల్, సత్యనారాయణ, యూసుఫ్, విజయ లక్ష్మీ, కరుణ తదితరులు పాల్గొన్నారు.

హత్య కేసులో ఫిర్యాదుదారుడికి బెదిరింపులు

కరీంనగర్ క్రైం, సెప్టెంబరు 11 (ఆంధ్రజ్యోతి): కరీంనగర్‌లోని కిసాన్‌నగర్‌లో మార్చి నెలలో నేపాల్‌కు చెందిన బహదూర్ భగత్‌ను హత్యచేసిన కేసులో నిందితుడు అయిన భరత్‌సింగ్ అలియాస్ భరత్ బెదిరింపులకు పాల్పడుతున్నాడని హత్యకుగురైన భగత్ కొడుకు బహదూర్ ఆకాశ్ గురువారం కరీంనగర్ మూడోటౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఒక ఫాస్ట్‌ఫుడ్ సెంటర్‌లో పని చేస్తున్న ఆకాశ్ వద్దకు వచ్చి తమపై ఫిర్యాదును వెనక్కి తీసుకోవాలని, కోర్టులో వ్యతిరేకంగా సాక్ష్యం చెప్పవద్దని బెదిరించినట్లు తెలిపారు. కేసు వాపసు తీసుకోనట్లయితే చంపుతామని బెదిరించినట్లు బాధితుడు ఆకాశ్ పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నాడు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

ఆటో డ్రైవర్‌ను సన్మానించిన సీపీ


ఆటోడ్రైవర్ రాజేందర్‌ను సన్మానిస్తున్న కరీంనగర్ సీపీ గౌస్ ఆలం

కరీంనగర్ క్రైం, సెప్టెంబరు 11 (ఆంధ్రజ్యోతి): కరీంనగర్‌లో గత ఆదివారం ఓ మహిళ ఆటోలో మరిచిపోయిన నాలుగు తులాల బంగారు ఆభరణాలు ఉన్న బ్యాగ్‌ను తిరిగి ప్రయాణికురాలికి అందజేసి నిజాయితీ చాటుకున్న తిమ్మాపూర్ మండలం పోలంపల్లి గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ కనకం రాజేందర్‌ను పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం అభినందించి, సన్మానించారు. వేములవాడ నుంచి కరీంనగర్‌కు వచ్చిన ఒక మహిళ గీతాభవన్ వద్ద ఆటో దిగి ఆసుపత్రికి బయలుదేరింది. ఈ క్రమంలో తన బ్యాగ్‌ను ఆటోలో మరిచి పోయింది. బ్యాగ్‌ను గమనించిన ఆటో డ్రైవర్ రాజేందర్ వెంటనే ఆమెను దింపిన స్థలానికి వెళ్లి బ్యాగ్‌ను అప్పగించాడు. బ్యాగ్‌లో నాలుగు తులాల బంగారు ఆభరణాలు, కొంత నగదు ఉన్నట్లు సదరు మహిళ తెలిపింది. ఆటో డ్రైవర్ రాజేందర్ నిజాయితీని గుర్తించిన పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం గురువారం కమిషనర్ రాజేందర్‌ను కార్యాలయానికి పిలిపించి శాలువా కప్పి, జ్ఞాపిక అందజేసి సత్కరించారు. కార్యక్రమంలో మద్దెల రాజేందర్, పడాల రాజమౌళి, ఆటోడ్రైవర్లు పాల్గొన్నారు.

లక్ష్మీపూర్‌లో కుక్కల స్వైరవిహారం

● పదిమందికి పైగా గాయాలు

రామడుగు, సెప్టెంబరు 11 (ఆంధ్రజ్యోతి): మండలంలోని లక్ష్మీపూర్ గ్రామంలో కుక్కలు స్వైరవిహారం చేస్తూ కనబడిన వారందరినీ కరుస్తూ హడలెత్తిస్తున్నాయి. పదుల సంఖ్యలో కుక్కలు మందలుగా గ్రామంలో తిరుగుతూ మనుషులను, పశువులను కరుస్తున్నాయి. కుక్కల దాడిలో దుర్గం పవన్, దూట శ్రీధర్, జాడి ప్రీతి, దూసశేఖర్, కొమురయ్య, వనిత రాజ మల్లమ్మతోపాటు పదిమందికిపైగా గాయపడ్డారు. అలాగే గేదెలను, ఎద్దులను సైతం దాడిచేస్తూ భయాందోళనకు గురిచేస్తున్నాయి. బాధితులందరూ కరీంనగర్, గుండి గోపాల్‌రావుపేట ప్రాథమిక ఆరోగ్యకేంద్రాలకు వెళ్లి చికిత్స తీసుకుంటున్నారు. ముఖ్యంగా పాలిచ్చే గేదెనుకుక్కలు దాడి చేయడంతో అక్కడపాలు తీసుకున్న వారందరూ కుక్కకాటు నివారణకు చికిత్స తీసుకున్నారు. కుక్కల బెడద తీవ్రంగా ఉందని అధికారులు చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

పిడుగుపాటుకు గేదె మృతి

ఇల్లంతకుంట, సెప్టెంబరు 11 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని పెద్దలింగాపూర్ గ్రామానికి చెందిన పయ్యావుల రామకృష్ణ అనే రైతుకు చెందిన పిడుగుపాటుతో మృతిచెందింది. రామకృష్ణ తన గేదెను వ్యవసాయ బావివద్ద గురువారం కట్టివేసి రాగా పిడుగుపాటుతో మృతిచెందింది. గేదె విలువ దాదాపు రూ.80వేల వరకు ఉంటుందని, ప్రభుత్వం ఆదుకోవాలని బాధిత రైతు కోరారు.

ఇద్దరిపై కేసు నమోదు

శంకరపట్నం, సెప్టెంబరు 11 (ఆంధ్రజ్యోతి): అక్రమంగా మట్టి తరలిస్తున్న ఇద్దరిపై పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసుల వివరాల ప్రకారం.. గొల్లపల్లి గ్రామానికిచెందిన చిన్నవేణి శ్రీను, సోమారం గ్రామానికిచెందిన కొనమళ్ల మనోజ్ ప్రభుత్వ అనుమతిలేకుండా అక్రమంగా జేసీబీ, ట్రాక్టర్‌ద్వారా మట్టిరవాణా చేస్తుండగా కొత్తగట్టుశివారులో పోలీసులు పట్టుకున్నారు. జేసీబీ, ట్రాక్టర్‌ను స్వాధీనం చేసుకుని వారిపై కేసునమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శేఖర్‌రెడ్డి తెలిపారు.

ఇసుక ట్రాక్టర్ పట్టివేత

శంకరపట్నం, సెప్టెంబరు 11 (ఆంధ్రజ్యోతి): అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్‌నుపట్టుకొని కేసునమోదు చేసినట్టు పోలీసులు తెలిపారు. గురువారం కేశవపట్నం గ్రామానికిచెందిన జుల సాయి ప్రభుత్వ అనుమతి లేకుండా అక్రమంగా ఇసుకరవాణా చేస్తుండగా కేశవపట్నం గ్రామంలో పట్టుకున్నామన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శేఖర్‌రెడ్డి తెలిపారు.

ఒకరి అరెస్ట్

తంగళ్లపల్లి, సెప్టెంబరు 11 (ఆంధ్రజ్యోతి): మండలంలోని బద్దనపల్లి శివారులో అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్‌ను సీజ్‌చేసి డ్రైవర్‌ను అరెస్ట్ చేసినట్లు ఎస్ఐ ఉపేంద్రచారి తెలిపారు. గురువారం తెల్లవారుజామున బద్దనపల్లి నుంచి తంగళ్లపల్లికి ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్ డ్రైవర్, యాజమాని తాళ్లకోండ నరేంద్రబాబుపై కేసునమోదుచేసి అరెస్ట్‌చేసి రిమాండ్‌కు తరలించినట్లుతెలిపారు. సిరిసిల్ల కోర్టు నరేంద్రబాబుకు రిమాండ్‌విధించి కరీంనగర్ జైలుకు పంపించినట్లు తెలిపారు.

మెటా ఫండ్ ఇన్వెస్ట్‌మెంట్ పేరిట భారీ మోసం

● నలుగురు నిందితులు అరెస్ట్, పరారీలో సూత్రధారి


నిందితులను అరెస్టు చూపుతున్న సీసీఎస్ సీఐ ఆర్ ప్రకాష్

కరీంనగర్, సెప్టెంబరు 11 (ఆంధ్రజ్యోతి): కరీంనగర్ జిల్లాలో మెటాఫండ్ అనే నకిలీఆన్‌లైన్ ట్రేడింగ్ కంపెనీ పేరుతో ప్రజలను మోసగించిన కేసులో నలుగురు నిందితులను కరీంనగర్ సీసీఎస్ పోలీసులు గురువారం అరెస్ట్ చేశారు. పరారీలో ఉన్న ప్రధాన నిందితుడి కోసం గాలింపుచర్యలు కొనసాగుతున్నాయని కరీంనగర్ సీపీ గౌస్‌ఆలం తెలిపారు. హైదరాబాద్‌కు చెందిన వరాల లోకేశ్వర్‌రావు అనే వ్యక్తి మెటా ఫండ్ పేరుతో ఆన్‌లైన్ ట్రేడింగ్‌లో డబ్బులు పెడితే మూడురెట్లు లాభంవస్తుందని ప్రజలను నమ్మబలికాడు. అతడితో చేతులు కలిపి కరీంనగర్‌కు చెందిన బూర శ్రీధర్, తులసి ప్రకాష్, దాసరి రమేష్, దాసరి రాజు ఈ మోసంలో భాగస్వాములయ్యారు. వీరంతా కలిసి ఎనిమిది మంది బాధితుల నుంచి సుమారు 54 లక్షల 65వేల రూపాయలు వసూలుచేశారు. సేకరించిన డబ్బును తమ తీగలగుట్టపల్లిలోని శ్రీ రామ టింబర్ డిపోలో తీసుకొని, బాధితులకు నకిలీ ఐడీలను సృష్టించి మోసం చేసినట్లు పోలీసులు గుర్తించారు. ఈ ఘటనపై కేసు నమోదుచేసి దర్యాప్తు జరిపిన పోలీసులు కరీంనగర్‌కు చెందిన నిందితులు బూర శ్రీధర్, తులసి ప్రకాష్, దాసరి రమేష్, దాసరి రాజులను గురువారం అరెస్ట్‌చేసి, కోర్టు ఉత్తర్వుల మేరకు జైలుకు తరలించారు. ఈ మోసానికి ప్రధాన సూత్రధారి అయిన వరాల లోకేశ్వర్‌రావు ఇంకా పరారీలో ఉన్నాడు. అతన్ని త్వరలో పట్టుకొని బాధితులకు న్యాయం జరిగేలా చూస్తామని కరీంనగర్ పోలీసులు తెలిపారు. సాధారణ ప్రజలు ఇటువంటి మూడు రెట్లు లాభం పేరిట ప్రకటనలకు, ఇన్వెస్ట్‌మెంట్ స్కీములు, నకిలీ ఆన్‌లైన్ ట్రేడింగ్ వంటి మోసపూరిత పథకాల పట్ల అప్రమత్తంగా ఉండాలని పోలీస్‌కమిషనర్ విజ్ఞప్తి చేశారు. ఈ కేసును ఛేదించి, నిందితులను పట్టుకోవటంలో కృషి చేసిన సీసీఎస్ సీఐ ఆర్ ప్రకాష్, ఎస్ఐలు తోట తిరుపతి, నేరేళ్ల రమేష్, హెడ్ కానిస్టేబుల్ హసన్, కానిస్టేబుల్ అనిల్, ఖలీఫాలను పోలీసు కమిషనర్ ప్రత్యేకంగా అభినందించారు.

గంజాయి విక్రయిస్తున్న బిహార్ వాసి అరెస్టు

● 1,120 గ్రాముల గంజాయి స్వాధీనం

కరీంనగర్ క్రైం, సెప్టెంబరు 11 (ఆంధ్రజ్యోతి): గంజాయి విక్రయిస్తున్న బీహార్‌కు చెందిన నిందితుడిని కరీంనగర్ రూరల్ పోలీసులు గురువారం అరెస్టు చేశారు. నిందితుడి వద్ద నుంచి 1,120గ్రాముల గంజాయి స్వాధీనం చేసుకున్నారు. కరీంనగర్ రూరల్‌సీఐ ఏ నిరంజన్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం... రూరల్ ఎస్ఐ నరేష్ తన సిబ్బందితో గురువారం ఉదయం పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా మొగ్దుంపూర్ శివారులోని బస్టాండ్‌కు సమీపంలో వ్యక్తి అనుమానాస్పదంగా కనిపించాడు. పోలీస్‌లనుచూసి పారిపోయేందుకు ప్రయత్నించగా పోలీసులు వెంబడించి అతన్ని అదుపులోకి తీసుకున్నారు. అనంతరం అతని వద్ద ఉన్న బ్యాగ్ తనిఖీ చేయగా అందులో నిషేధిత గంజాయి, గంజాయి పువ్వు పట్టుబడింది. నిందితుడిని విచారించగా బీహార్ రాష్ట్రం సుపౌల్ జిల్లా, రాగ్‌పూర్ గ్రామానికి చెందిన దీపక్ కుమార్ ముక్తియాగా వెల్లడైంది. ప్రస్తుతం నిందితుడు పెద్దపల్లి జిల్లాలోని సుల్తానాబాద్ మండలం గర్రెపల్లి గ్రామంలో నివాసం ఉంటున్నట్లు తెలిసింది. బీహార్‌లో ఎక్కువగా దొరికే గంజాయి తెలంగాణకు తీసుకువచ్చి అమ్మితే ఎక్కువలాభాలు వస్తాయని తెలిసి కొంత కాలంగా గుట్టుచప్పడు కాకుండా బీహార్ నుంచి గంజాయి తక్కువ ధరకు తీసుకువచ్చి మోగ్దుంపూర్ ఇతర గ్రామాలలో విద్యార్థులకు, లారీ డ్రైవర్స్‌కు అమ్ముతూ లాభాలు గడిస్తున్నాడు. వచ్చిన లాభాలతో జల్సాలు చేస్తున్నాడు. నిందితుడి వద్ద నుంచి గంజాయితో పాటు 5,600 రూపాయల నగదు, సెల్ ఫోన్ స్వాధీనం చేసుకుని, కోర్టులో హాజరు పరిచి అతన్ని జైలుకు తరలించారు.

ముత్యంపేట షుగర్ ఫ్యాక్టరీని పునరుద్ధరించాలి

● రౌండ్‌టేబుల్ సమావేశంలో అఖిలపక్ష నాయకుల తీర్మానం


రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొన్న అఖిలపక్షం నాయకులు

మెట్‌పల్లిటౌన్, సెప్టెంబరు 11 (ఆంధ్రజ్యోతి): ముత్యంపేట షుగర్ ఫ్యాక్టరీని పునరుద్ధరించాలని అఖిలపక్షనాయకులు ప్రభుత్వాన్ని కోరారు. గురువారం మెట్‌పల్లి పట్టణంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో ముత్యంపేట షుగర్ ఫ్యాక్టరీ పునరుద్ధరణ కోసం రౌండ్‌టేబుల్ సమావేశాన్ని తుల గంగవ్వ ట్రస్ట్ చైర్మన్ తులా రాజేందర్ కుమార్, టీజేఎస్‌నియోజకవర్గ ఇన్‌చార్జి, పార్టీ రైతు విభాగం రాష్ట్రఅధ్యక్షుడు కంతి మోహర్ రెడ్డి ఆధ్వర్యంలో అఖిలపక్షం నాయకులు, రైతు సంఘం నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటుచేసిన పునరుద్ధరణ కమిటీ చక్కెర ఫ్యాక్టరీని త్వరగా ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఇందుకు గాను మంత్రి శ్రీధర్‌బాబు, మాజీఎమ్మెల్సీ జీవన్‌రెడ్డిల ద్వారా సీఎం రేవంత్‌రెడ్డిని కలిసి స్పష్టమైన హామీ తీసుకునేలా చర్యలు చేపట్టాలని తీర్మానించారు. షుగర్ ఫ్యాక్టరీ విషయంలో అందరూ కలిసికట్టుగా ఉండి ఫ్యాక్టరీని తెరిపించుకోవాలని కోరారు.

కార్యక్రమంలో అఖిలపక్షం నాయకులు చెన్నమనేని శ్రీనివాస్‌రావు, దారిశెట్టి రాజేష్, మారు సాయిరెడ్డి, చెన్న విశ్వనాథం, రైతు సంఘం నాయకులు మామిడి నారయణరెడ్డి, గోరుమంతుల ప్రవీణ్, బీఆర్ఎస్, టీజేఎస్ సిపిఐ, సిపిఐ ఎంఎల్, న్యూడెమోక్రసీ నాయకులు పాల్గొన్నారు.

ఆదమరిస్తే అంతే..

● చెంజర్ల-గంగిపల్లి ప్రధాన రహదారిపై బుంగ
● పట్టించుకోని అధికారులు


చెంజర్ల-గంగిపల్లి రోడ్డుపై పడ్డ బుంగ

మానకొండూర్, సెప్టెంబరు 11 (ఆంధ్రజ్యోతి): మానకొండూర్ మండలంలోని చెంజర్ల నుంచి గంగిపల్లి వెళ్లే ప్రధాన రహదారిపై బుంగ పడడంతో ప్రయాణికులు ప్రమాదం అంచున ప్రయాణిస్తున్నారు. చెంజర్ల గ్రామ శివారులోని రెండు మూల మలుపుల మధ్య తారు రోడ్డుపై బుంగ పడింది. ఈ రోడ్డు వెంబడి పలుగ్రామాలకు చెందిన ట్రాక్టర్లు, ఆటోలు, ద్విచక్ర వాహనాలు నిత్యం కరీంనగర్‌తో పాటు ఇతర గ్రామాలకు వెల్లుతుంటాయి. రాత్రి వేళలో రోడ్డుపై పడ్డ బుంగ కనిపించకపోవడంతో పలువురు ద్విచక్రవాహనదారులు ప్రమాదానికి గురైనట్లు గ్రామస్థులు తెలిపారు. రోడ్డుపై పడ్డ బుంగకు మరమ్మతులు చేపట్టాలని అధికారులకు తెలిపినా పట్టించుకోవడం లేదని ఆయాగ్రామాల ప్రయాణికులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా మండల అధికారులు స్పందించి బుంగకు మరమ్మతులు చేపట్టి రోడ్డు ప్రమాదాలను నివారించాలని ప్రయాణికులు కోరుతున్నారు.

రాష్ట్రస్థాయి యోగా విజేతలకు అభినందన


క్రీడాకారులను అభినందిస్తున్న సీపీ గౌస్ ఆలం

కరీంనగర్ స్పోర్ట్స్, సెప్టెంబరు 11 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ యోగాసన స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్మల్ జిల్లాలో నిర్వహించిన ఆరోవ రాష్ట్రస్థాయి యోగా క్రీడా పోటీల్లో గెలుపొందిన క్రీడాకారులను కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం అభినందించారు. గత నెలలో కరీంనగర్ జిల్లా యోగాసన స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీల్లో కరీంనగర్ జిల్లానుంచి రాష్ట్రస్థాయి పోటీలకు వివిధ విభాగాల్లో 31 మంది క్రీడాకారులను ఎంపికచేసి ఈ నెల5 నుంచి 7వరకు నిర్మల్ జిల్లాలో జరిగిన రాష్ట్రస్థాయి పోటీలకు పంపించారు. ఈ పోటీల్లో సుమారు 700మంది క్రీడాకారులు పాల్గొనగా కరీంనగర్ జిల్లా నుంచి అజయ్, ఎస్ కీర్తన, ధృతి, సాత్వికలు పతకాలు సాధించారు. ఈ సందర్భంగా గురువారం పోలీస్‌కమిషనర్ కార్యాలయంలో విజేతలైన యోగా క్రీడాకారులను అభినందించారు. కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా యోగాసన స్పోర్ట్స్ అసోసియేషన్ కన్వీనర్ ముత్యాల రమేష్, కో-కన్వీనర్ ప్రియాంక, ఫిజికల్ డైరెక్టర్ సుష్మ పాల్గొన్నారు.

తల్లి పోషణ పట్టించుకోని కొడుకుకు కౌన్సెలింగ్

శంకరపట్నం, సెప్టెంబరు 11 (ఆంధ్రజ్యోతి): తల్లి పోషణ పట్టించుకోని కొడుకుకు మహిళా శిశుసంక్షేమ శాఖాధికారులు, గురువారం కౌన్సెలింగ్ నిర్వహించారు. మహిళా శిశు సంక్షేమ శాఖాధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. మొలంగూర్ గ్రామానికి చెందిన మరాటి రాజమ్మ భర్త ఐదేళ్ల క్రితం మృతిచెందాడు. కొడుకు శ్రీనివాస్.. రాజమ్మ పోషణ బాధ్యతలు చూసుకోవడం లేదు. దీంతో రాజమ్మ ఈ విషయమై 2024డిసెంబరులో ఆర్డీవోకు ఫిర్యాదుచేసింది. ఆ ఫిర్యాదుపై ఆర్డీవో విచారణ చేపట్టి తల్లి పోషణకోసం నెలకు రూ.6వేలు కొడుకు చెల్లించాలని ఆదేశించారు. తాజాగా మహిళా శిశుసంక్షేమశాఖ ఆధ్వర్యంలో విచారణ చేపట్టగా, రాజమ్మ ప్రస్తుతం తన చిన్న కూతురి ఇంట్లో ఉన్నట్లు తెలిపారు. అధికారులు రాజమ్మను ఫోన్‌లో సంప్రదించగా, మూడు నెలలుగా తనకొడుకు పోషణ బాధ్యతలకు డబ్బులు చెల్లించడం లేదని తెలిపింది. దీంతో అధికారులు అతనికి కౌన్సెలింగ్ నిర్వహించారు. ఇక నుంచి నగదును తల్లిఖాతాలో జమ చేయాలని కుమారుడిని ఆదేశించినట్లు తెలిపారు. కార్యక్రమంలో డీపీసీ కౌన్సిలర్ పద్మావతి, మహిళా సాధికారిక కేంద్రం జెండర్ స్పెషలిస్టు కవిత, సూపర్‌వైజర్ పద్మ, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ రాములు, కానిస్టేబుల్ శ్రీధర్‌రెడ్డి, హోంగార్డు ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

డిగ్రీ ప్రవేశాల కోసం చివరి విడత స్పాట్ అడ్మిషన్స్

గణేశ్‌నగర్, సెప్టెంబర్ 11 (ఆంధ్రజ్యోతి): విద్యా సంవత్సరం(2025-26)కి గాను డిగ్రీలో అడ్మిషన్ పొందేందుకు రూపొందించిన దోస్త్ (డిగ్రీఆన్‌లైన్ సర్వీసెస్, తెలంగాణ) చివరి అవకాశంగా స్పాట్‌అడ్మిషన్ షెడ్యూల్‌ను ఉన్నతవిద్యామండలి సెప్టెంబర్11న విడుదల చేసినట్లు ఎస్‌ఆర్‌ఆర్ కళాశాలప్రిన్సిపల్ ప్రొఫెసర్ కెరామకృష్ణ, కళాశాల అడ్మిషన్స్ కమిటీ కోఆర్డినేటర్ డాక్టర్ కడారు సురేందర్‌రెడ్డి, దోస్త్‌కోఆర్డినేటర్ డాక్టర్ ఆర్.రామకృష్ణ ఒక సంయుక్తప్రకటనలో తెలియజేశారు. దోస్త్ స్పాట్‌అడ్మిషన్స్ షెడ్యూల్ ప్రకారం సెప్టెంబర్ 12న కళాశాల నోటీస్ బోర్డులో వివిధ కోర్సుల్లో గల ఖాలీల వివరాలను ప్రచురిస్తామని, దోస్త్ వెబ్‌సైట్‌లో కూడా అందుబాటులో ఉంటాయని తెలిపారు. స్పాట్‌అడ్మిషన్ల ప్రక్రియ లోకల్ విద్యార్థులకు సెప్టెంబర్ 15, సెప్టెంబర్ 16వ తేదీల్లో జరుగుతుందన్నారు. ఒరిజినల్ సర్టిఫికెట్లతో స్పాట్‌అడ్మిషన్‌కు కళాశాలలో హాజరుకావాలని, ఇదివరకే అడ్మిషన్ పొందిన విద్యార్థులకుస్పాట్‌కు అవకాశం ఉండదన్నారు. స్పాట్‌అడ్మిషన్‌లో పాల్గొనేవిద్యార్థులు రూ.425 రిజిస్ట్రేషన్ ఫీజు చెల్లించాలని తెలిపారు. స్పాట్‌అడ్మిషన్‌లో భర్తీకానీ సీట్లకు మరొకసారి సెప్టెంబర్18,19న వన్‌టైం స్పెషల్‌స్పాట్ అడ్మిషన్‌రౌండ్ ఉంటుందని ఇందులో లోకల్ నాన్‌లోకల్ విద్యార్థులకు అవకాశంకల్పిస్తామన్నారు. స్పాట్‌ద్వారా ప్రవేశంపొందిన విద్యార్థులకు ఫీజురీయింబర్స్‌మెంట్ వర్తించదన్నారు.

పీజీ ఎంట్రెన్స్‌లో గురుకుల విద్యార్థులకు ర్యాంకులు

కరీంనగర్ రూరల్, సెప్టెంబరు 11 (ఆంధ్రజ్యోతి): టీజీసీపీగెట్ (పీజీఎంట్రెన్స్ టెస్టు)లో నగునూరు గురుకుల డిగ్రీ కళాశాల విద్యార్థులు ఉత్తమ ర్యాంకులు సాధించారు. బి రోహిని ఎకానమిక్స్‌లో 16వర్యాంకు, లలితా దేవి స్టాటిటిక్స్‌లో 18వ, జి హారిక బోటనీ 46, బి రోహిణి హిస్టరీ 58, సీహెచ్ పూజిత ఎకానమిక్స్‌లో 66వర్యాంకు సాధించారని ప్రిన్సిపాల్ డాక్టర్ టి మాలతి తెలిపారు.

పంచాయతీలకు సమర్థ్ సేవలు



- పారదర్శకంగా పంచాయతీల పాలన
- ప్రత్యేక పోర్టల్ అందుబాటులోకి తెచ్చిన కేంద్రం

ఇల్లందకుంట, సెప్టెంబరు 11 (ఆంధ్రజ్యోతి): పంచాయతీల పాలన మరింత పారదర్శకంగా అందించేందుకు కేంద్ర ప్రభుత్వం 'సమర్థ్ పంచాయత్ పోర్టల్' రూపొందించింది. దీని ద్వారా గ్రామ పంచాయతీల పాలన, పథకాల అమలు, నిధుల వినియోగం తదితర అంశాలపై పారదర్శకంగా ఉండేలా చూడవచ్చు. పాలనలో పారదర్శకత తీసుకు వచ్చేందుకు పంచా యతీలను ఆన్‌లైన్ చేయనుంది. సమర్థ్ పంచాయత్ పోర్టల్ పంచాయతీల ఆదాయ వనరులను పెంపొందించడానికి, పర్యవేక్షించడానికి ఉద్దేశించిన ఒక డిజిటల్ వేదిక. దీని ద్వారా పంచాయతీలు తమ ఆదాయాన్ని డిజిటల్‌గా సేకరించి పర్యవేక్షించే అవకాశం ఉంటుంది. పంచాయతీల స్వయం సమృద్ధిని పెంపొందించడం, పన్ను, పన్నేతర ఆ దాయ వనరులను డిజిట లైజ్ చేయడం, ఆన్‌లైన్ ద్వారా ఆదాయ సేకరణను సులభతరం చేయడం కోసం కేంద్ర ప్రభుత్వం పోర్టల్‌ను అందుబాటులోకి తీసుకు వచ్చింది. పంచాయతీలు తమ ఆదాయ వనరులను సమర్థవంతంగా నిర్వహించడానికి ఈ పోర్టల్ ఉపయోగపడుతుంది.

ముఖ్యమైన విధులు

గ్రామాభివృద్ధి ప్రణాళికలు సిద్ధం చేయడం, అమలు చేయడం. తాగునీటి సరఫరా, పారిశుధ్య నిర్వహణ. వీధి దీపాల ఏర్పాటు, నిర్వహణ, జనన, మరణాల నమోదు. గ్రామ ఆస్తులను పరిరక్షించడంతో పాటు జిల్లా పంచాయతీ అధికారులు, విస్తరణాధికారులు, కార్యదర్శుల ద్వారా పనితీరును పర్యవేక్షించే అవకాశం ఉంటుంది. శాసనసభ, లోక్‌సభ నియోజకవర్గాలతో అనసంధానించి డేటా నిర్వహణ.

అవార్డులతో ప్రోత్సాహం

ఏటా ఏప్రిల్ 24న పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా ఉత్తమ పనితీరును కనబరిచే పంచాయతీలకు పంచాయత్ సశక్తికరణ పురస్కార్ ప్రదానం.

ఈ గ్రామ్ స్వరాజ్

ఈ గ్రామ్ స్వరాజ్ కార్యక్రమం ద్వారా చివరి పంచాయతీ పంచాయతీ వరకు డిజిటలైజేషన్ అవుతుంది. ఇందులో నిధుల ట్రాకింగ్, పథకాల అమలు, పరిపాలన, ఆర్థిక లావాదేవీలను పర్యవేక్షించే అవకాశం ఉంటుంది. బడ్జెట్ గ్రాంట్లు, గ్రామస్థుల ఆమోదం, ప్రణాళికలు అభివృద్ధి. వార్షిక ప్రణాళిక, అభివృద్ధి పనులకు సాయం, సంక్షేమ పథకాల లబ్ధిదారుల ఎంపికలో ఉపయోగపడుతుంది. ప్రాజెక్టు ఆమోదం, గ్రామసభల నిర్ణయాలు, బడ్జెట్ ప్రతిపాదనలు. పారిశుధ్యం, తాగునీటి సరఫరా, స్వచ్ఛ భారత్ మిషన్ సాధనకు కృషి చేస్తారు. మురుగు నీటి తొలగింపు, మరుగుదొడ్ల నిర్మాణ పర్యవేక్షణ. బహిరంగ మలవిసర్జన రహిత గ్రామాల సాధనకు కృషి చేస్తారు.







మానసాదేవి ఆలయాన్ని దర్శించుకున్న హీరో శ్రీకాంత్



మానసాదేవి అమ్మవారి ప్రసాదం చిత్రపటాన్ని హీరో శ్రీకాంత్‌కు అందజేస్తున్న ఆలయకమిటీ సభ్యులు

గన్నేరువరం, సెప్టెంబరు 11 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ఖాసింపేట మానసాదేవి అమ్మవారిని సినీ నటుడు హీరో శ్రీకాంత్, యాక్టర్ భూపాల్ రాజ్, నిర్మాత విజయ్ గురువారం సాయంత్రం దర్శించుకున్నారు. అమ్మవారికి ప్రత్యేకపూజలు నిర్వహించి ముడుపును కట్టారు. అమ్మవారి మహిమల గురించి తెలుసుకుని స్వయంగా దర్శించుకునేందుకు వచ్చినట్లు త్వరలోనే కుటుంబంతోకలిసి వచ్చి అమ్మవారిని మరలా దర్శించుకుంటానని హీరో శ్రీకాంత్ తెలిపారు. ఆలయ అర్చకులు అమర్‌నాథ్‌శర్మ, ఆలయకమిటీ ఛైర్మన్ ఏలేటిచంద్రారెడ్డి ఆధ్వర్యంలో హీరో శ్రీకాంత్‌ను ఘనంగా సన్మానించి లడ్డూ ప్రసాదం, అమ్మవారి చిత్రపటాన్ని అందజేశారు. హీరో శ్రీకాంత్ ఆలయానికి అకస్మాత్తుగా వచ్చినప్పటికీ విషయం తెలుసుకుని ఆయన అభిమానులు అధిక సంఖ్యలో తరలివచ్చి ఆయనతో సెల్ఫీలు దిగారు.

రైతులు పూల సాగుపై దృష్టి సారించాలి



పూడూర్‌లో పూల తోటను పరిశీలిస్తున్న వ్యవసాయశాఖాధికారులు

కొడిమ్యాల, సెప్టెంబరు 11 (ఆంధ్రజ్యోతి): రైతులు వరి, పత్తి వంటి సంప్రదాయ పంటలతో పాటు పూలసాగుపై దృష్టి సారించాలని జిల్లా ఉద్యాన, పట్టుపరిశ్రమ అధికారి జి. శ్యాం ప్రసాద్ అన్నారు. గురువారం మండలంలోని పూడూర్ గ్రామంలో నందగిరి మహేష్‌కు చెందిన పూల తోటలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పూల సాగుతో తక్కువ కాలంలో ఎక్కువ ఆదాయం పొందవచ్చునన్నారు. పండగ సీజన్‌లో మొక్కలను నాటుకోవటానికి ప్రోత్సాహకంగా ఉద్యాన శాఖ ద్వారా సబ్సిడీ అందిస్తున్నట్లు తెలిపారు. గులాబీ, బంతి, చామంతి, మల్లె వంటి పూల సాగుకు ఎకరానికి 8,000వేల రూపాయలు సబ్సిడీ, లిల్లీ, గ్లాడియోలస్ వంటి దుంప జాతి పూలసాగుకు ఎకరానికి 40,000వేల రూపాయల సబ్సిడీ అందుతుందన్నారు. పూలసాగుపై ఆసక్తిగల రైతులు పట్టాదారు పాసు పుస్తకం, ఆధార్‌కార్డు, బ్యాంక్ ఖాతా జిరాక్స్, ఒక ఫొటోతో సంబంధిత హెచ్‌ఈవో లేదా, ఏఈవోకు లేదా జగిత్యాల ఉద్యాన కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఉద్యాన అధికారి కె.స్వాతి, ఉద్యాన విస్తరణ అధికారి అనిల్, రాజేష్, డ్రిప్ కంపెనీ సిబ్బంది దేవేందర్‌రెడ్డి రైతులు పాల్గొన్నారు.

ఉద్యోగుల పెండింగ్ బిల్లులను మంజూరు చేయాలి

కరీంనగర్ టౌన్, సెప్టెంబరు 11 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ ఉద్యోగుల పెండింగ్ బిల్లులన్నిటిని వెంటనే మంజూరు చేయాలని తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగుల గెజిటెడ్, నాన్‌గెజిటెడ్, ఉపాధ్యాయులు, కార్మికులు, పెన్షనర్ల జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర కార్యదర్శి మహ్మద్ ముజాహిద్ హుస్సేన్ ప్రభుత్వాన్ని కోరారు. స్థానిక టీఎన్‌జీవోస్ ఫంక్షన్‌హాల్‌లో ఏర్పాటు చేసిన టీఎన్‌జీవోస్ ఉద్యోగుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 2004లో కేంద్ర ప్రభుత్వం పాతపెన్షన్ స్కీమ్‌ను రద్దుచేసి సీపీఎస్‌ను అమలు చేయడంతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వోద్యోగులకు అన్యాయం జరిగిందన్నారు. సీపీఎస్‌ను వెంటనే రద్దుచేయాలని కోరారు. రిటైర్‌అయిన ఉద్యోగులకు పెన్షన్‌రాక పోవడం విచారకరణమని అన్నారు. ఉద్యోగుల సమస్యలన్నిటిని వెంటనే పరిష్కరించాలని కోరారు. సమావేశంలో ఉద్యోగ సంఘ నాయకులు గుంటి భిక్షపతి, అనిల్‌కుమార్, ఎంఏ భారీ, ఎండీ సలావుద్దీన్, శ్రీనివాస్‌రావు, తిరుపతి, ప్రవీణ్‌రెడ్డి, సునీత, అనిత, కృష్ణవేణి, శ్రీనివాస్, ఎండీ ఇలియాస్, మేనేజర్ యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం ఉద్యమాలకు స్ఫూర్తి

- సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకటరెడ్డి
- గాలిపల్లిలో సాయుధ పోరాట వారోత్సవాలు ప్రారంభం



సమావేశంలో మాట్లాడుతున్న చాడ వెంకటరెడ్డి

ఇల్లంతకుంట, సెప్టెంబరు 11 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం పలు ఉద్యమాలకు స్ఫూర్తిగా నిలిచిందని సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు, మాజీఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి పేర్కొన్నారు. రైతాంగ సాయుధపోరాట వారోత్సవాలు గురువారం ప్రారంభం అయ్యాయి. ఇల్లంతకుంట నుంచి గాలిపల్లి గ్రామంలోని కమ్యూనిస్టు నాయకుడు బద్దం ఎల్లారెడ్డి స్తూపం వరకు వాహన ర్యాలీని సీపీఐ జిల్లా కార్యదర్శి మంద సుదర్శన్ జండా ఊపి ప్రారంభించగా, ఎల్లారెడ్డి విగ్రహానికి పూలమాలలు వేశారు. ఈసందర్భంగా మంద అనీల్‌కుమార్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ భూమికోసం, భుక్తికోసం వెట్టిచాకిరి విముక్తి కోసం జరిగిన పోరాటమే రైతాంగ సాయుధ పోరాటం అన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో అనేక మంది ముస్లింలు చిత్రహింసలకు గురయ్యారన్నారు. నాటి రజాకార్లు జర్నలిస్టు షోయబుల్లాఖాన్‌ను క్రూరంగా చంపారన్నారు. ప్రభుత్వాలు సాయుధ పోరాట విలీనదినోత్సవాన్ని ఎందుకు ధైర్యంగా జరుపడం లేదో అర్థం కావడం లేదన్నారు. స్వచ్ఛందంగా జరిగిన పోరాటాన్ని కొంతమంది కావాలని మతం రంగు పులుముతున్నారని విమర్శించారు. రానున్న తరాలకు తెలంగాణ వీరచరిత్ర అందకుండా చేసే కుట్రలు జరుగుతున్నాయన్నారు. బీజేపీ ఉచ్చులో పడకుండా కాంగ్రెస్ ప్రభుత్వం విలీన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఇల్లంతకుంటలో బద్దం ఎల్లారెడ్డి విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో సీపీఐ జిల్లాకార్యదర్శి మంద సుదర్శన్, కార్యవర్గ సభ్యులు గుంటి వేణు, కేవీ అనసూర్య, కడారి రాములు, మీసం లక్ష్మన్, మంద అనీల్, మండల కార్యదర్శి తీపిరెడ్డి తిరుపతిరెడ్డి, జిల్లా నాయకులు సావనపెల్లి మల్లేశం, భూంరెడ్డి, పెండల ఆదిత్య, బండారి చందులతో పాటు వివిధ గ్రామాల రైతులు, కార్మికులు పాల్గొన్నారు.

విద్యార్థులు సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలి

గణేశ్‌నగర్, సెప్టెంబరు 11 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులు తమ సమయాన్ని సద్వినియోగం చేసుకొని సరైన మార్గంలో పయనించాలని ఎస్సారార్ గవర్నమెంట్ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల అటానమస్ కరీంనగర్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె రామకృష్ణ సూచించారు. కళాశాలలో కెరీర్ గైడెన్స్‌సెల్, ఎన్‌ఎస్‌ఎస్ విభాగాల ఆధ్వర్యంలో కెరీర్ గైడెన్స్ కార్యక్రమాన్ని కోచ్ ఎడ్డిగా శ్రీనివాస్ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. ఈసందర్భంగా ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె రామకృష్ణ మాట్లాడుతూ విద్యార్థులు సమయాన్ని సద్వినియోగం చేసుకొని సరైన మార్గంలో పయనించాలని సూచించారు. వైస్ ప్రిన్సిపాల్స్ పి నితిన్, టి రాజయ్య మాట్లాడుతూ సోషల్ మీడియా, మొబైల్ ఫోన్లకు విద్యార్థులు బానిసలు కావద్దన్నారు. అనంతరం ఎ శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులు తమకు ఎదురయ్యే సమస్యలను పాజిటివ్ దృక్పథంతో ఎదుర్కోవాలని చెప్పారు. ఒక స్పష్టమైన లక్ష్యాన్ని ఎంచుకొని లక్ష్యసాధనకు కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో కెరీర్ గైడెన్స్ సెల్ కో ఆర్డినేటర్ కె సుధాకర్, ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ డాక్టర్ కె అర్జున్, బి ఎలిజబెత్ రాణి, డాక్టర్ పడాల తిరుపతి, ఎం వెంకటేశ్వర్లు, జి రాజేందర్, సీఈవో డాక్టర్ టి శ్రీనివాస్, మధు రాజేష్, డాక్టర్ మల్లారెడ్డి, డాక్టర్ రామకృష్ణ, డాక్టర్ నరేష్, డాక్టర్ సోమనర్సయ్య, డాక్టర్ రాజేశం ఎ రాంకిషన్ పాల్గొన్నారు.

రాష్ట్ర వ్యాప్తంగా టీ ఫైబర్ సేవలు

- అడవిశ్రీరాంపూర్‌ను ఏఐ గ్రామంగా తీర్చిదిద్దుతాం
- ప్రతివిద్యార్థి ఏఐ ద్వారా ప్రతిభావంతులు కావాలి
- రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు



టీ ఫైబర్‌ను ప్రారంభించిన మంత్రి శ్రీధర్‌బాబు

ముత్తారం, సెప్టెంబరు 11 (ఆంధ్రజ్యోతి): మండలంలోని అడవిశ్రీరాంపూర్ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో ఏఐ టెక్నాలజీ కేంద్రాన్ని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకొని భవిష్యత్‌లో ప్రపంచానికి పోటీగా నిలబడాలని ఆయన కోరారు. మారుమూల అడవి శ్రీరాంపూర్ గ్రామాన్ని ఏఐ గ్రామంగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యంగా ముందుకు సాగుతామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రతీ ఇంటికి టీ ఫైబర్ సేవలు అందిస్తూ ప్రతి ఒక్కరిని ఇంటర్నెట్ వినియోగదారులుగా చేయడమే ప్రభుత్వ లక్ష్యమని, ప్రపంచం మొత్తం కృత్రిమ మేథస్సు వైపు దూసుకుపోతోందన్నారు. రాష్ట్రంలోని గ్రామీణ పాఠశాలల్లోను విద్యార్థులకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌ని పరిజ్ఞానం అందించడం చారిత్రాత్మక అడుగుగా అభివర్ణించారు. అలాగే గ్రామం మొత్తం ప్రజల వినియోగం కోసం ఉచిత ఇంటర్నెట్ సేవలను ఆయన ప్రారంభించారు. దీంతో విద్యార్థులు, యువతతోపాటు గ్రామప్రజలకు కూడా డిజిటల్ సేవలను అందుబాటులోకి రానున్నాయని తెలిపారు. విద్యార్థులు, ఉపాధ్యాయులకు సూపర్ టీచర్ ఎడ్యూకేషన్ రిఫార్మర్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ ద్వారా 100 ఏఐ టూల్స్ కిట్లను పంపిణీచేశారు. ఇప్పటివరకు అడవిశ్రీరాంపూర్ గ్రామంలో రూ.1.28 కోట్ల పెట్టుబడితో సుమారు వెయ్యికి పైగా హైస్పీడ్ ఇంటర్నెట్ కనెక్టివిటీ టీ ఫైబర్ కల్పించారని, ఏఐ ఆధారిత సీసీటీవీ సర్వే లైన్స్ సిస్టం ప్రారంభించిన ట్లు మంత్రి తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా నాలుగు జిల్లాల్లో టీ ఫైబర్ సేవలను ప్రారంభించామని, ఎనిమిది నెలలపాటు సంబంధిత కంపెనీ నాలుగు జిల్లాల్లో ఒక్కొక్క గ్రామాన్ని పూర్తి స్థాయిలో టీఫైబర్ కనెక్టివిటి చేశారని తెలిపారు. అలాగే ప్రతి ప్రభుత్వ పాఠశాలలో ఏఐటెక్నాలజీ బోధించేందుకు ఉపాధ్యాయులకు శిక్షణ తరగతులు త్వరలోనే ఏర్పాటు చేస్తామన్నారు. ఈ కార్యక్ర మంలో కలెక్టర్ కోయ శ్రీహర్ష, టీ ఫైబర్ ఎండీ వేణుప్రసాద్, గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ అన్నయ్యగౌడ్, మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తొట్ల తిరుపతి యాదవ్, మార్కెట్ కమిటీ ఛైర్మన్ వైనాల రాజు, మాజీ జడ్పీటీసీ చొప్పరి సదానందం, వైస్ ఛైర్మన్ మద్దెల రాజయ్యతోపాటు పలువురు ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

శ్రీరాంసాగర్‌కు తగ్గిన వరద

జగిత్యాల, సెప్టెంబరు 11 (ఆంధ్రజ్యోతి): శ్రీరాంసాగర్ ప్రాజెక్టులోకి వరద నీరు గురువారం స్వల్పంగా తగ్గింది. ప్రాజెక్టులోకి ఎగువ ప్రాంతం నుంచి 29,545 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వస్తోంది. ప్రాజెక్టు నీటి నిల్వ 80.5 సామర్థ్యానికి ప్రస్తుతం 80.501 టీఎంసీల నీరు నిల్వ ఉంది. కాకతీయ కాలువ, మిషన్ భగీరథ, వరద కాలువ ఇతరములకు కలిపి ప్రాజెక్టు నుంచి 29,545 క్యూసెక్కుల నీటిని వదులుతున్నారు. ఇందులో వరద కాలువకు 19,000 క్యూసెక్కులు, కాకతీయ కాలువకు 5,500 క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు.



నీటితో నిండిన ఎల్ఎండీ

అన్నపూర్ణ రిజర్వాయర్‌లోకి కొనసాగుతున్న ఎత్తిపోతలు

ఇల్లంతకుంట : ఇల్లంతకుంట మండలం అనంతగిరి గ్రామసమీపంలోని అన్నపూర్ణ రిజర్వాయర్‌లోకి నీటి ఎత్తిపోతలు రెండు పంపుల ద్వారా కొనసాగుతున్నాయి. 3.5 టీఎంసీల సమర్థ్యం ఉన్న రిజర్వాయర్‌లో ప్రస్తుతం 3.09టీఎంసీలకు చేరుకున్నాయి. మధ్యమానేరు ద్వారా 6400 క్యూసెక్కుల నీటిని ఎత్తిపోస్తుండగా, ఎగువన ఉన్న రంగనాయకసాగర్‌కు 6600క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు.

నిండు కుండలా మిడ్ మానేరు

బోయినపల్లి : మిడ్ మానేరు జాలశయం పూర్తిస్థాయిలో నిండు కుండలా మారి జకకళ సంతరించుకుంది. గురువారం ప్రాజెక్ట్‌లోకి 13400 క్యూసెక్కుల ఇన్ వచ్చి చేరుతోంది. ఇందులో ఎస్సారెస్పీ నుంచి వరదకాలువ ద్వారా 13300 మానేరు, మూలవాగు ద్వారా 100 క్యూసెక్కుల నీటి ప్రవాహం కొనసాగుతోంది. మిడ్‌మానేరు నుంచి ప్యాకేజి 10లోని అన్నపూర్ణ రిజర్వాయర్‌కు 6400 ప్యాకేజి 91030 క్యూసెక్కులు దిగువన్న మిడ్ మానేరుకు 4గేట్ల ద్వారా 600 క్యూసెక్కుల నీటి విడుదల కొనసాగుతోంది. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 318 మీటర్లకు 371.78ఉండగా, నిలువ సామర్థ్యం 27.55 టీఎంసీలకు 26.991లకు చేరుకుంది.



మిడ్ మానేరు గేట్లనుంచి ప్రవహిస్తున్న నీరు

ఎల్ఎండీ ఎనిమిది గేట్లు ఎత్తివేత

తిమ్మాపూర్: రెండు రోజులుగా కరీంనగర్‌తో పాటు ఎగువప్రాంతాల్లో కురుస్తున్న వర్షాల కారణంగా కరీంనగర్ పరిధిలోని దిగువ మానేరు జలాశయంలోకి భారీగా ఇన్‌ఫ్లోవస్తోంది. దీంతో ఎల్ఎండీ పూర్తిస్థాయిలో నిండటంతో వస్తున్న ఇన్‌ఫ్లో ఆధారంగా ఇరిగేషన్ అధికారులు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉంటూ ఎల్ఎండీ ప్రధానగేట్లను అవసరం మేర తెరిచి నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. గురువారం ఉదయం వరకు ఎల్ఎండీ ప్రధాన స్పిల్‌వే రెండు గేట్లు 1ఫీట్ మేర ఎత్తి 4వేల క్యూసెక్కుల నీరు దిగువకు విడుదల చేస్తుండగా మధ్యాహ్నం 2.30గంటలకు రెండు గేట్లు మరో ఫీట్ మేర ఎత్తి 4వేలనుంచి 6వేలక్యూసెక్కులకు పెంచారు. తిరిగి రాత్రి 7.30గంటల సమయంలో మోయతుమ్మెద వాగు నుంచి వరద నీరు భారీగా వస్తుండటంతో మరో 2గేట్లు మొత్తం నాలుగు గేట్లు 2ఫీట్ల మేర ఎత్తి 12వేల క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. ఎల్ఎండీ పూర్తి నీటి సామర్థ్యం 24.034 టీఎంసీలు కాగా ప్రస్తుతం 23.732 టీఎంసీల నీరు ఉంది. మోయతుమ్మెద వాగు నుంచి 20,000క్యూసెక్కులు, మిడ్ మానేరు నుంచి 6వేలక్యూసెక్కులు, ఎగువ కాకతీయ కాలువ నుంచి 800 క్యూసెక్కులు మొత్తం 26,800 క్యూసెక్కుల నీరు ఎల్ఎండీలోకి వస్తుండగా, ఎల్ఎండీ నుంచి కాకతీయ కాలువ నుంచి 3000క్యూసెక్కులు, 8గేట్ల నుంచి 30వేల క్యూసెక్కుల నీరు, మిషన్ భగీరథ, ఆవిరి రూపంలో 309క్యూసెక్కులు మొత్తం 33,309క్యూసెక్కుల నీరు అవుట్ ఫ్లో వెలుతోంది.

జగిత్యాల ఉపాధ్యాయుడికి జాతీయస్థాయి అవార్డు



అవార్డు అందుకుంటున్న గంగాధర్

జగిత్యాల అర్బన్, సెప్టెంబరు 11 (ఆంధ్రజ్యోతి): జగిత్యాల పట్టణానికి చెందిన అడ్లగట్ల గంగాధర్ అనేఉపాధ్యాయుడికి వినూత్న బోధన పద్ధతులకు ఇచ్చే ప్రతిష్ఠాత్మకమైన జాతీయ స్థాయిలో ఏర్పాటు చేసిన ఇండియన్ స్కూల్‌ఆఫ్‌ఎక్సలెన్స్ అవార్డు దక్కింది. గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో జరిగిన ప్రతిష్ఠాత్మక ఇండియన్ స్కూల్‌అవార్డు ఫంక్షన్‌లో ఆయనకు ఈ గౌరవం దక్కింది. రోబో స్కూల్‌చాంప్స్, ఫూచర్ స్కూల్ టెక్నాలజీ సంస్థ ఛైర్మన్ అక్షయ్ అహుజా అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో గంగాధర్ తన వినూత్నబోధన పద్ధతుల గురించి వివరించారు. ముఖ్యంగా గంగాధర్ రూపొందించిన అంగులియా అబాకస్ 2.0విధానం అబాకస్ స్పీడ్ క్యాలిక్యులేషన్స్‌లో ఒకనూతన ఒరవడిని సృష్టించిందని ఈ పద్ధతి ద్వారా వేలాది మంది విద్యా ర్థులు కాలిక్యులేటర్ లేకుండా అత్యంత వేగంగా లెక్కలు చేయగలుగుతున్నారని, చేతి వేళ్లను ఉపయోగించి 1 నుంచి 100వరకు గుణకారం లెక్కలను సులభ పద్ధతిలో ఎలాంటి భయం లేకుండా చేస్తున్నారని వివరించారు. జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం అయిన సెప్టెంబర్ 10వ తేదీన ఈఅవార్డు అందుకున్నట్లు గంగాధర్ తెలిపారు.

24 గంటల్లో.. 28 డెలివరీలు

జగిత్యాల మాతా శిశు కేంద్రంలో రికార్డు ప్రసవాలు



సాధారణ ప్రసవం అయిన బాలింతలతో వైద్యులు

జగిత్యాల అర్బన్, సెప్టెంబరు 11 (ఆంధ్రజ్యోతి): జగిత్యాల పట్టణంలోని మాతాశిశు కేంద్రంలో 24గంటల్లో రికార్డుస్థాయిలో ప్రసవాలు జరినట్లు మాతాశిశుకేంద్రం సూపరింటెండెంట్ డాక్టర్ జీవీ కృష్ణమూర్తి తెలిపారు. బుధవారం మధ్యాహ్నం నుంచి గురువారం మధ్యాహ్నం వరకు 28మంది మహిళలు ప్రసవించినట్లు తెలిపారు. 28మందిలో 12 మంది మహిళలు సాధారణ ప్రసవం, 16 మందికి సిజేరియన్‌చేసినట్లు తెలిపారు. జగిత్యాల మాతాశిశు కేంద్రంలో సాధారణ ప్రసవాల సంఖ్య గతంతో పోలిస్తే గణనీయంగా పెరిగిందన్నారు. చాలా సందర్భాల్లో మహిళలు సాధారణ ప్రసవం అయ్యేలా వైద్యులు కృషి చేస్తున్నారని తెలిపారు. తప్పనిసరి పరిస్థితుల్లో మాత్రమే సిజేరియన్‌లు చేయాల్సి వస్తున్నదని అన్నారు. రికార్డు స్థాయిలో ప్రసవాలు చేసిన వైద్యులు డాక్టర్ మాధవి, డాక్టర్ అరుణ, డాక్టర్ నాగరాణి, డాక్టర్ సాయిసుధ ఇతర సిబ్బందిని ఆయన అభినందించారు.

బీసీ డిక్లరేషన్ సభను విజయవంతం చేయండి

- టీపీసీసీ ప్రధాన కార్యదర్శి కాశిపాక రాజేష్



కరీంనగర్ అర్బన్, సెప్టెంబరు 11 (ఆంధ్రజ్యోతి): ఈ నెల 15న కామారెడ్డిలో జరిగే బీసీ డిక్లరేషన్ సభను రాజకీయ పార్టీలకతీతంగా బీసీలందరూ కలిసికట్టుగా విజయవంతం చేయాలని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాశిపాక రాజేష్ గురువారం ప్రకటనలో కోరారు. రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా కామారెడ్డి గడ్డ మీద బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల వాటాను తేల్చిన కాంగ్రెస్ పార్టీ మాట నిలబెట్టుకుందన్నారు. స్థానిక సంస్థలతోపాటు విద్యా, ఉద్యోగ రంగాల్లో బీసీలకు 42 శాతాన్ని కాంగ్రెస్ పార్టీ చేసిన కృషిని తెలంగాణ ప్రజలు గుర్తించాలని కోరారు.

దళిత సంఘాల ఆధ్వర్యంలో రాస్తారోకో

సుభాష్‌నగర్, సెప్టెంబరు 11(ఆంధ్రజ్యోతి): అంబేడ్కర్ విగ్రహాన్ని అవమానకరమైన పద్ధతిలో తొలగించారని నిరసిస్తూ దళిత సంఘాల నాయకులు రాస్తారోకో నిర్వహించారు. గురువారం స్థానిక కిసాన్‌నగర్ నుంచి గాంధీ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించి అక్కడ రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా దళిత సంఘాల నాయకులు కంసాల శ్రీనివాస్, నక్క ప్రమోద్, శంకర్ మాట్లాడుతూ మున్సిపల్ ఫుట్‌బోర్డుపై అంబేడ్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేసుకున్నామని తెలిపారు. ఆయన జయంతి, వర్ధంతి కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. అయితే కొంతమంది హైకోర్టులో కేసువేసి, ఈ విగ్రహాన్ని కూల్చేందుకు ఆర్డర్ తీసుకువచ్చారన్నారు. అధికారులు, పోలీసులు రాత్రి సమయంలో విగ్రహాన్ని అవమానకర పద్ధతిలో తొలగించడం సరికాదన్నారు. విగ్రహాన్ని తిరిగి అక్కడే పునఃప్రతిష్ఠించాలని లేని పక్షంలో పెద్దఎత్తున ఉద్యమం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎడ్ల అశోక్, కుర్ర తిరుపతి, నక్క ప్రమోద్, సంపతి అశోక్, కల్లెపల్లి నవీన్, దర్పల్లి క్రాంతి, క్యాదాసి ప్రభాకర్, గజ్జల ఆనందరావు, దండు అంజయ్య, వరలక్ష్మి, గొర్రె రాజయ్య, గాలి అనిల్, దీకొండ శేఖర్, వినోద్, కాశిపాక అశోక్, వడ్లూరి లక్ష్మణ్, మేక లక్ష్మణ్ పాల్గొన్నారు.

గంగాధర: కరీంనగర్‌లో అంబేడ్కర్ విగ్రహాన్ని తొలగించిన చోటే తిరిగి ఏర్పాటు చేయాలని గంగాధర మండల దళిత సంఘనాయకులు డిమాండ్ చేశారు. గురువారం గంగాధర తహసీల్దార్ రజితకు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా నాయకులు అంబేడ్కర్ విగ్రహాన్ని తొలగించడం తీవ్రంగా ఖండించారు. కార్యక్రమంలో అంబేడ్కర్ సంఘం మండలాధ్యక్షుడు ప్రవీణ్, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకుడు చిలుముల రాజన్న, సీనియర్ నాయకుడు లింగాలదుర్గయ్య, ఎమ్మార్పీఎస్ మండలాధ్యక్షుడు రవి, శ్రీనివాస్, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

సైబర్ క్రైమ్ డీఎస్పీ బాధ్యతల స్వీకరణ



సీపీకి పూలమొక్కను అందిస్తున్న కోత్వాల్ రమేష్

కరీంనగర్ క్రైం, సెప్టెంబరు 11 (ఆంధ్రజ్యోతి): కరీంనగర్ సైబర్‌క్రైమ్ పోలీసు ఠాణా ఎస్‌హెచ్‌వో (స్టేషన్ హౌస్ ఆఫీసర్)గా డీఎస్పీ కోత్వాల్ రమేష్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు ఈ పదవిలో ఉన్న డీఎస్పీ వరాల నరసింహారెడ్డి హైదరాబాద్ సీసీఎస్‌కు బదిలీ అయ్యారు. ఆసిఫాబాద్ జిల్లా సైబర్ క్రైమ్ కోఆర్డినేషన్ సెంటర్‌లో డీఎస్పీగా పనిచేసిన కోత్వాల్ రమేష్‌ను కరీంనగర్ డీఎస్పీగా నియమించారు. పదవీ బాధ్యతలు స్వీకరించిన అనంతరం, డీఎస్పీ కోత్వాల్ రమేష్ కరీంనగర్ సీపీ గౌస్ ఆలం, అడిషనల్ డీసీపీ, ఇతర ఉన్నతాధికారులను మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేశారు.

జిల్లాస్థాయి క్రీడా పోటీలకు వింధ్యావాలీ విద్యార్థులు



విద్యార్థులను అభినందిస్తున్న ప్రిన్సిపాల్ ప్రశాంత్

కరీంనగర్ స్పోర్ట్స్, సెప్టెంబరు 11 (ఆంధ్రజ్యోతి): ఇటీవల పాఠశాలల క్రీడా సమాఖ్య ఆధ్వర్యంలో నిర్వహించిన కరీంనగర్ అర్బన్ జోన్ స్థాయి క్రీడా పోటీల్లో విశేష ప్రతిభ చాటిన జిల్లా కేంద్రంలోని మెహర్‌నగర్ వింధ్యావాలీ ఉన్నత పాఠశాల విద్యార్థులు జిల్లాస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈ పోటీల్లో వాలీబాల్‌లో ప్రతిభచాటిన ఎం అభిరామ్ అండర్-17 విభాగంలో అలాగే కె నరసింహ భార్గవ్, అండర్-14 విభాగంలో జిల్లాస్థాయికి ఎంపికయ్యారు. అండర్-17 కబడ్డీలో డి మణితేజ, పి సాయితేజ జిల్లాస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. గురువారం పాఠశాలలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో విద్యార్థులను వింధ్యావాలీ చైర్మన్ రామవరం లక్ష్మీప్రకాశ్‌రావు, వైస్‌చైర్మన్ రామవరం పృథ్వీరావు, ప్రిన్సిపల్ జి ప్రశాంత్, ఉపాధ్యాయ బృందం అభినందించారు.

ప్రతీ బూత్‌లో జాతీయ జెండా ఎగురవేయాలి

సేవా పక్వాడ్ జిల్లా కన్వీనర్ ఇనుకొండ నాగేశ్వర్‌రెడ్డి



మాట్లాడుతున్న సేవా పక్వాడ్ జిల్లా కన్వీనర్ ఇనుకొండ నాగేశ్వర్‌రెడ్డి, బీజేపీ పశ్చిమజోన్ కన్వీనర్ జాడి బాల్‌రెడ్డి

తిమ్మాపూర్, సెప్టెంబరు 11 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా ఈనెల 17వ తేదిన ప్రతీబూత్‌లో జాతీయ జెండాను ఎగురవేయాలని బీజేపీ శ్రేణులకు బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, సేవాపక్వాడ్ జిల్లా కన్వీనర్ ఇనుకొండ నాగేశ్వర్‌రెడ్డి పిలుపునిచ్చారు. గురువారం మండలంలోని కొత్తపల్లి గ్రామంలో బీజేపీ మండల అధ్యక్షుడు సుగురిత జగదీశ్వరాచారి ఆధ్వర్యంలో మండల కార్యశాల ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి ఇనుకొండ నాగేశ్వర్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. సెప్టెంబరు 17న నిర్వహించే కార్యక్రమాల విషయంలో పార్టీ సూచనలను తప్పకుండా పాటించాలని సూచించారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమపథకాలపై ప్రచారం చేయాలన్నారు. సేవా పక్వాడ్ కార్యక్రమాల పరంగా రక్తదానాలు, చిత్రలేఖన పోటీలు నిర్వహించే విధంగా కార్యకర్తలు రూపకల్పన చేసు కోవాలని ఇనుకొండ నాగేశ్వర్‌రెడ్డి సూచించారు. కార్యక్రమంలో మండల ఇన్‌చార్జి నరహరి లక్ష్మారెడ్డి, నాయకులు గడ్డం అరుణ్, బూట్ల శ్రీనివాస్, కొయ్యడ శ్రీనివాస్, ఎర్రోజు లక్ష్మణ్, కార్యకర్తలు శ్రీనివాస్, సునీల్‌రెడ్డి, గడ్డం శ్రీనివాస్ రెడ్డి, కామెర వెంకటేష్, మేకల అనిల్, తమ్మనివేణి మహేష్, గణేష్ పాల్గొన్నారు.

'సేవాపక్షం'ను విజయవంతం చేయండి

భగత్‌నగర్ (ఆంధ్రజ్యోతి): ప్రధాని నరేంద్రమోదీ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించ తలపెట్టిన సేవా పక్వాడ్, సేవా పక్షం కార్యక్రమాలను విజయవంతం చేయాలని బీజేపీ పశ్చిమ జోన్ కన్వీనర్ జాడి బాల్‌రెడ్డి పిలుపునిచ్చారు. సెప్టెంబరు 17వ తేదీ నుంచి అక్టోబర్ 2వ తేదీ వరకు నిర్వహించే కార్యక్రమాలను పెద్దఎత్తున చేపట్టాలన్నారు. కార్యక్రమంలో ఎన్నం ప్రకాశ్, జానపట్లస్వామి, సిద్ది సంపత్, సుధాకర్‌పటేల్, వాసు, పర్వతం మల్లేశం, లాల మురళి, గంటనరసింహారెడ్డి, కేశరెడ్డి పాల్గొన్నారు.

ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేయాలి

గంగాధర, సెప్టెంబరు 11 (ఆంధ్రజ్యోతి): విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేసిన ఉపాధ్యాయులు విద్యార్థుల గుండెల్లో శాశ్వతంగా నిలుస్తారని ఎంఈవో ఏనుగు ప్రభాకర్‌రావు అన్నారు. ఉప్పరమల్యాల హైస్కూల్లో జరుగుతున్న గంగాధర, రామడుగు మండలాల తెలుగు ఉపాధ్యాయుల స్కూల్ కాంప్లెక్స్ సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. ఈనెలలో ఉద్యోగవిరమణ పొందనున్న రామడుగు మండలం గోపాల్‌రావుపేట ప్రభుత్వ పాఠశాల తెలుగు ఉపాధ్యాయుడు బాగ రాజమహేందర్‌ను సన్మానించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ప్రభావతి, తెలుగు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

14న జిల్లాస్థాయి ఓపెన్ చదరంగ పోటీలు

కరీంనగర్ స్పోర్ట్స్, సెప్టెంబరు 11 (ఆంధ్రజ్యోతి): జిల్లాస్థాయి ఓపెన్ చదరంగ పోటీలను ఈనెల 14న నిర్వహించనున్నట్లు విశ్వనాథ్ చెస్ అకాడమీ చీఫ్ డైరెక్టర్ అంతగిరి విశ్వప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. స్విస్ లీగ్ పద్ధతిలో ఈ పోటీలను నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేస్తామన్నారు. అండర్-9,11,13,15 సంవత్సరాల వయసుగల క్రీడాకారులు ఈనెల 13వ తేదీలోగా ఫోన్‌నంబర్ 9030177607 లో సంప్రదించాలని సూచించారు.

ఉద్యోగ సంఘాల జేఏసీ పునరుద్ధరించడం హర్షణీయం

సుభాష్‌నగర్, సెప్టెంబరు 11 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ ప్రభుత్వం సివిల్ సర్వీసెస్ జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ (జేఎస్‌సీ)ను పునరుద్ధరిస్తు ఉత్తర్వులు జారీ చేయడం హర్షణీయమని ఎంప్లాయీస్ జేఏసీ జిల్లా ఛైర్మెన్ దారం శ్రీనివాస్‌రెడ్డి ఒక ప్రకటనలో అన్నారు. ఈ కౌన్సిల్ ద్వారా ఉద్యోగులు, అధికారుల మధ్య నేరుగా చర్చలు జరిగి, ఉద్యోగుల సమస్యలు, క్రమశిక్షణ చర్యలు, విధి విధానాలు, జాబ్ చార్ట్, పనిఒత్తిడి వంటి అంశాలు ప్రభుత్వం దృష్టికి సమగ్రంగా చేరుతాయన్నారు. ప్రభుత్వ నిర్ణయం పట్ల ఉద్యోగ సంఘాల నాయకులు మడిపెల్లి కాళీచరణ్, డాక్టర్ అరవింద్‌రెడ్డి, సంగెం లక్ష్మణరావు, నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం కోట రామస్వామి, నాగుల నరసింహస్వామి, రాగి శ్రీనివా స్, సర్దార్ హర్మిందర్‌సింగ్, గూడ ప్రభాకర్, ఒంటెల రవీందర్‌రెడ్డి, ముప్పిడి కిరణ్‌కుమార్‌రెడ్డి, ఒంటెల ప్రసాద్ రెడ్డి, శారద, సబిత, సునీత, సరిత, కామ సతీష్, గిరిధర్ రావు, సందీప్‌తోపాటు గుర్తింపు పొందిన ఉపాధ్యాయ సంఘాలు హర్షం వ్యక్తం చేశారు.

బతుకమ్మ, దసరా పండుగలకు విస్తృత ఏర్పాట్లు చేయండి



మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం అందజేస్తున్న మాజీ మేయర్ సునీల్‌రావు

కరీంనగర్ టౌన్, సెప్టెంబరు 11 (ఆంధ్రజ్యోతి): ప్రజలు అత్యంత ఘనంగా జరుపుకునే బతుకమ్మ, దసరా పండుగలకు నగరంలో విస్తృత ఏర్పాట్లు చేయాలని బీజేపీ నాయకుడు, మాజీ మేయర్ యాదగిరి సునీల్‌రావు అధికారులను కోరారు. ఈ మేరకు గురువారం ఆయన మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్‌ని మున్సిపల్ కార్యాలయంలో కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సునీల్‌రావు మాట్లాడుతూ ఈనెల 22 నుంచి ప్రారంభమయ్యే బతుకమ్మ, దసరా ఉత్సవాలకు అన్ని డివిజన్లలో వీధిదీపాలన్నీ వెలిగేలా చూడాలని, మహిళలు బతుకమ్మ ఆడే ప్రాంతాలతోపాటు నిమజ్జనం చేసే చోట లైటింగ్ సిస్టమ్, సౌండ్ సిస్టమ్, స్టేజీ, మ్యాట్ తదితర సౌకర్యాలన్ని ఏర్పాటు చేయాలని కోరారు.

ఇటీవల కురిసిన భారీవర్షాలకు దెబ్బతిన్న రోడ్లకు ప్యాచ్‌వర్క్ చేయించాలని, శానిటేషన్ చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమం లో మాజీ కార్పొరేటర్లు, నాయకులు లెక్కల స్వప్నవేణు, చొప్పరి జయశ్రీవేణు, బండ సుమరమణారెడ్డి, కొలిపాక అంజయ్య, దుర్శేడ్ అనూప్‌కుమార్, టి శ్రీదేవిచంద్రమౌళి, కె ఆనంద్, కొలగాని శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

మర మగ్గాల పరిశ్రమను ఆదుకోవాలి

గంగాధర, సెప్టెంబరు 11 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వాలు మరగ్గాల పరిశ్రమను ఆదుకోవాలని మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ డిమాండ్ చేశారు. గర్శకుర్తి మగ్గాలపై విజిలెన్స్ అధికారుల దాడి చేసి కేసులు నమోదు చేయగా గురువారం ఆయన పరామర్శించారు. పవర్‌లూమ్స్‌పై విజిలెన్స్ దాడి చేయడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు విజేందర్‌రెడ్డి, నవీన్‌రావు, దామోదర్ పాల్గొన్నారు.

గిద్ద పెరుమాండ్ల ఆలయంలో దసరా ఏర్పాట్లు చేయండి

కరీంనగర్ అర్బన్, సెప్టెంబరు 11 (ఆంధ్రజ్యోతి): నగరంలోని కోతిరాంపూర్‌లో గల గిద్ద పెరుమాండ్ల స్వామి ఆలయంలో దసరా ఉత్సవాలకు ఏర్పాట్లు చేయాలని మాజీ కార్పొరేటర్ టేల భూమయ్య మున్సిపల్ కమిషనర్‌కు గురువారం వినతిపత్రం అందజేశారు. 9వ డివిజన్‌లో అలకాపురీ కాలని, రోడ్ నం. 12, 13, 14లో, టెలిఫోన్ ఎక్చేంజ్, ఆటోనగర్‌లో అమృత్ స్కీం కింద పైప్‌లైన్ ఏర్పాటు కోసం మంజూరు చేయాలని కోరారు. దసరా ఉత్సవాల సందర్భంగా గిద్ద పెరుమాండ్లస్వామి ఆలయ పరిసరాలను శుభ్రం చేయడంతోపాటు లైటింగ్ ఏర్పాటు చేయాలని కోరారు.

లయన్స్‌క్లబ్‌కు అవార్డులు

సుభాష్‌నగర్, సెప్టెంబరు 11 (ఆంధ్రజ్యోతి): విశిష్ట సామాజిక సేవలందించినందుకుగాను రాజరాజేశ్వర లయన్స్‌క్లబ్‌కు అవార్డులు ప్రకటించారు. ఈ అవార్డులను గవర్నర్ కోదండరాములు, ఉప గవర్నర్ మోరె భద్రేశం, జీఎంటీ కోఆర్డినేటర్ బంక రామస్వామి చేతుల మీదుగా క్లబ్ అధ్యక్షుడు నరహరి లక్ష్మారెడ్డి, కార్యదర్శి బండ కిషన్‌రెడ్డి అవార్డులను అందుకున్నారు. కార్యక్రమంలో క్లబ్ కోశాధికారి ఠాకూర్ వందన సింగ్ ఉన్నారు,

కుట్టు మిషన్ పంపిణీ

కరీంనగర్ టౌన్, సెప్టెంబరు 11 (ఆంధ్రజ్యోతి): నగరంలోని లక్ష్మీనగర్ ప్రాంతానికి చెందిన పేద ఆర్యవైశ్య మహిళ సంధ్యారాణికి వాసవీ శాతవాహన క్లబ్ ఆధ్వర్యంలో ఉచితంగా కుట్టు మిషన్ ను పంపిణీ చేశారు. గురువారం వాసవీ క్లబ్ అధ్యక్షుడు ఎలగందుల మునీందర్ ఆమెకు కుట్టు మిషన్‌ను అందజేశారు. క్లబ్ సెక్రెటరీ బండ సాగర్, కోశాధికారి తోడుపునూరి విశ్వనాథం, పైడ ప్రభాకర్, యాంసాని ఆగయ్య పాల్గొన్నారు.

వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన అవసరం



మాట్లాడుతూన్న జిల్లా మహిళా సాధికారత కోఆర్డినేటర్ శ్రీలత

గణేశ్‌నగర్, సెప్టెంబరు 11 (ఆంధ్రజ్యోతి): పిల్లలకు వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన అవసరమని మహిళా సాధికారత కేంద్ర కోఆర్డినేటర్ శ్రీలత అన్నారు. కరీంనగర్‌లోని స్కిల్ డెవలప్‌మెంట్ ట్రేనింగ్ సెంటర్‌లో మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా మహిళా సాధికారత కేంద్రం వారు విద్యార్థులకు అవగహనా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా సాధికారత కేంద్ర కోఆర్డినేటర్ శ్రీలత పిల్లలకు పలు వ్యక్తిగత పరిశుభ్రత, సమతుల్య ఆహారంపై అవగాహన కల్పించారు. మహిళలకు ఏ విధమైన సహాయ సహకారాలు అవసరమైనా జిల్లా మహిళా సాధికారత కేంద్ర సిబ్బందిని ఆశ్రయించవచ్చని తెలిపారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రాజమణి, మహిళా సాధికారత కేంద్ర జనరల్ స్పెషలిస్ట్ శైలజ, సెంటర్ మేనేజర్ మమత, సిబ్బంది శ్రీనివాస్, రాములు, అనిల్, రాజు, మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

యూరియా కోసం తప్పని తిప్పలు

చెప్పులు క్యూలో పెట్టి ఎదురుచూపులు



ఖాసింపేట రైతు వేదిక వద్ద చెప్పులను క్యూలో పెట్టిన రైతులు

గన్నేరువరం, సెప్టెంబరు 11 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ఖాసింపేట రైతువేదికలో గురువారం యూరియా బస్తాల పంపిణీ ఉండడంతో ఉదయమే రైతువేదిక వద్దకు భారీగా చేరుకున్న రైతులు తమ చెప్పులను క్యూలో పెట్టి ఎదురుచూశారు.

ఏవో కిరణ్మయి పర్యవేక్షణలో వ్యవసాయ అధికారులు క్లస్టర్‌లోని నాలుగు గ్రామాల రైతులకు టోకెన్లు జారీ చేసి యూరియా బస్తాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏవో మాట్లాడుతూ యూరియా కోసం రైతులు ఆందోళన పడాల్సిన అవసరం లేదని రైతువేదికల్లో యూరియా పంపిణీ నిరంతరాయంగా కొనసాగుతుందని అన్నారు.

● సంక్షిప్తం..

కరీంనగర్ కల్చరల్: నగరంలోని మంకమ్మతోట వేంకటేశ్వరాలయంలో కొబ్బరికాయలు, వాహన పూజా సామగ్రి అమ్మకం హక్కు కోసం 19న ఉదయం 11-30 గంటలకు వేలం నిర్వహిస్తున్నట్లు ఈవో ఎన్ శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు.

● నగరంలోని మార్కెట్‌రోడ్ వేంకటేశ్వరాలయంలో శుక్రవారం హుండీల డబ్బును లెక్కించనున్నట్లు ఈవో కె సుధాకర్ ప్రకటనలో తెలిపారు.

చొప్పదండి: మండలంలోని వెదురుగట్టులో చొప్పదండి ప్రాథమిక ఆరోగ్య ఆధ్వర్యంలో మెగా హెల్త్‌క్యాంపును గురువారం నిర్వహించారు. పీహెచ్‌సీ వైద్యాధికారి శ్రీకీర్తన, సీహెచ్‌వో వెంకటస్వామి, సూపర్‌వైజర్లు శ్రీదేవి, జాకీర్ హుస్సేన్ పాల్గొన్నారు.

గన్నేరువరం: మండలంలోని ఖాసింపేట గ్రామానికి చెందిన పాడి రైతు బద్దం తిరుపతిరెడ్డి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబసభ్యులకు కరీంనగర్ డెయిరీ ఆధ్వర్యంలో ఐదువేల రూపాయల ఆర్థికసాయాన్ని గ్రామడెయిరీ అధ్యక్షుడు తిరుపతిరెడ్డి, సూపర్ వైజర్ లక్ష్మీనర్సయ్య అందజేశారు. మాజీ ఉపసర్పంచ్ బద్దం సంపత్‌రెడ్డి, సొసైటీ కార్యదర్శి వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

● ఈనెల 19 నుంచి 21వరకు హైదరాబాద్‌లో నిర్వహించే ఫొటో ట్రేడ్ ఎక్స్‌పోను పోస్టర్లను రాష్ట్ర ఫొటోఅండ్‌వీడియో గ్రాఫర్స్ సంఘం ప్రధానకార్యదర్శి సిరి రవి మండల కేంద్రంలో విడుదల చేశారు. జిల్లా అసోసియేషన్ అధ్యక్షుడు తుమ్మ చందు, మండల అధ్యక్షుడు రాపోలు సతీష్, లక్ష్మణ్, రాములు, వెంకటేష్, దత్తాద్రి, దుర్గాప్రసాద్, తిరుపతి, రఘు, నాగరాజు, మహేందర్, ఆంజనేయులు, తిరుపతి పాల్గొన్నారు.

వీణవంక: మండలంలోని కనపర్తి ఎల్లమ్మ ఆలయం వద్ద కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్ ఎంపీ నిధుల నుంచి మంజూరైన రెండు లక్షల రూపాయలతో బోరు మోటరు ఏర్పాటు చేశారు. బీజేపీ మండల అధ్యక్షుడు బత్తిని నరేష్‌గౌడ్ ప్రారంభించారు. నాయకులు చేతి వేంకటేశ్వర్లు, శ్రీనివాస్‌రెడ్డి, అల్లపురెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, అనిష్, కొండాల్‌రెడ్డి, సారయ్య, యాదగిరి, పి అనిల్ ఉన్నారు.

బీఆర్ఎస్వీ ఆధ్వర్యంలో ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం



ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న బీఆర్ఎస్వీ నాయకులు

గణేశ్‌నగర్, సెప్టెంబరు 11 (ఆంధ్రజ్యోతి): గ్రూప్ 1 పరీక్ష నిర్వహణలో పబ్లిక్ సర్వీస్ కమిషన్ విఫలమైందని, నైతిక బాధ్యత వహిస్తూ టీజీపీఎస్సీ చైర్మన్, సభ్యులు వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ శాతవాహన యూనివర్సిటీ మెయిన్ గేటు ఎదుట ప్రభుత్వ దిష్టిబొమ్మను బీఆర్ఎస్వీ నాయకులు గురువారం దహనం చేశారు. ఈ సందర్భంగా కరీంనగర్ జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ పొన్నం అనిల్ కుమార్‌గౌడ్ మాట్లాడతూ గ్రూప్-1 పరీక్షల్లో అవకతవకలకు పాల్పడ్డ వారిపై కఠినచర్యలు తీసుకోవాలని, పరీక్షను రద్దు చేసి తక్షణమే నోటిఫికేషన్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్వీ శాతవాహన యూనివర్సిటీ ఇన్‌చార్జి చుక్క శ్రీనివాస్, నగర అధ్యక్షుడు బొంకూరి మోహన్, కరీంనగర్ నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు గంగాధర చందు, నాయకులు బందారపు అజయ్ కుమార్‌గౌడ్, ఆరే రవిగౌడ్, నారదాసు వసంతరావు, పటేల్ శ్రవణ్‌రెడ్డి, సోమిరెడ్డి నరేష్‌రెడ్డి, ఒడ్నాల రాజు, అఫ్రోజ్, అవినాష్, సోహెల్, సైఫ్, ప్రశాంత్, పదం సిద్దు, లింగాల సాయికిరణ్ ఉప్పు మనోజ్, శ్యామ్, అక్షయ్ తదితరులు పాల్గొన్నారు.

గ్రూప్-1 నోటిఫికేషన్ పత్రాల దహనం

భగత్‌నగర్: కొత్తపల్లి పట్టణంలో డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో గ్రూప్-1 నోటిఫికేషన్ పత్రాలను గురువారం దహనం చేశారు. ఈ సందర్భంగా డీవైఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి తిరుపతి మాట్లాడుతూ రాష్ట్రంలో వివాదాలకు నిలయంగా మారిన టీజీపీఎస్సీని ప్రక్షాళన చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో టీజీపీఎస్సీపై నమ్మకం కలిగే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. నిరుద్యోగ యువతకు న్యాయం జరిగేంత వరకు పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో మండల నాయకులు అశోక్, రాజేష్, రవి, రామ్‌చరణ్, శ్రీనివాస్, వెంకటేశ్ పాల్గొన్నారు.

'రైస్ మిల్లులో యూరియా అక్రమ నిల్వలు'

తిమ్మాపూర్, సెప్టెంబరు 11 (ఆంధ్రజ్యోతి): మండలంలోని రామకృష్ణకాలనీలోని ఓ రైస్‌మిల్లులో అక్రమంగా యూరియా నిల్వలు ఉంచినట్లు, దీనిని రైతులు గమనించినట్లు బీజేపీ మండల అధ్యక్షుడు సుగుర్తి జగదీశ్వరాచారి ఆరోపించారు. దీనిపై అధికారులనుంచి ఎలాంటి సమాచారం రాకపోవడంతో గోదాంలో తామే తనిఖీలకు వెళ్లినట్లు తెలిపారు. ఈ విషయం తెలుసుకున్న పోలీసులు, వ్యవసాయశాఖ అధికారులు రైస్‌మిల్లు వద్దకు చేరుకున్నారని తెలిపారు. అక్రమంగా నిల్వ ఉంచిన యూరియాను ఎక్కడికి పంపిణీ చేశారో అధికారులు లెక్కలతోసహా వివరించాలని డిమాండ్‌చేశారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్రనాయకులు ఇనుకొండ నాగేశ్వర్‌రెడ్డి, నాయకులు లక్ష్మారెడ్డి, శ్రీనివాస్, లక్ష్మణ్, మల్లేశం, అనిల్, గణేష్ పాల్గొన్నారు.

15న ఎస్‌జీఎఫ్ అండర్-17 వాలీబాల్ పోటీలు

కరీంనగర్ స్పోర్ట్స్, సెప్టెంబరు 11 (ఆంధ్రజ్యోతి): జిల్లా పాఠశాలల క్రీడా సమాఖ్య ఆధ్వర్యంలో కరీంనగర్ జిల్లాస్థాయి అండర్-17 బాలబాలికల వాలీబాల్ పోటీలను ఈ నెల 15న నిర్వహించనున్నారు. జిల్లా కేంద్రానికి సమీపంలోని రేకుర్తి ఢిల్లీ డిఫెన్స్ జూనియర్ కళాశాల మైదానంలో ఈ పోటీలను నిర్వహించనున్నామని జిల్లా ఎస్‌జీఎఫ్ కార్యదర్శి బాషబోయిన వేణు గోపాల్ తెలిపారు. ఈ పోటీల్లో పాల్గొనే క్రీడాకారులు రేకుర్తిలో క్రీడల కన్వీనర్ గిన్నె లక్ష్మణ్, క్రీడల నిర్వాహకులు కర్ర శ్రీనివాస్‌కు ఉదయం 10 గంటలకు రిపోర్టు చేయాలని తెలిపారు. ఈపోటీల్లో ప్రతిభచాటే క్రీడాకారులను ఉమ్మడి జిల్లాస్థాయి జోన్ వాలీబాల్ పోటీలకు ఎంపికచేస్తామని పేర్కొన్నారు.

ఆదమరిస్తే అంతే..

(5వ పేజీ తరువాయి)

రాష్ట్ర వ్యాప్తంగా కలకలంరేపింది. ప్రమాదం జరిగిన స్థలంలో సాగునీటి కాలవపై నుంచి కరీంనగర్-జగిత్యాల ప్రదాన రోడ్డు వంతెన ఉన్నది. ఈ రోడ్డుపై వంతెన నిర్మించినప్పటికీ అక్కడే మూలమలుపు ఉండటంతో వాహనం అదుపుతప్పి కాలువలోకి జారి పోయింది. అయితే కాలువకు కొంత దూరం వరకు ఫెన్సింగ్ లేదా గోడ లేకుండా వదిలేయటంతో ఈ ప్రమాదం చోటు చేసుకోగా ఆరుగురు విద్యార్థుల ప్రాణాలు గాలిలో కలిసిపోయాయి. ఇదే కాలువలో చొప్పదండి ప్రాంతంలో 2015లో ఒక జీపు అదుపుతప్పి పడిపోవటంతో చొప్పదండి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంకు చెందిన ఇద్దరు మహిళలు (ఒక ఏఎన్ఎం, మరో సహాయకురాలు) మృతి చెందారు. అంతకు ముందు కూడా ఎన్నో ప్రమాదాలు జరుగగా పలువురు మృతి చెందారు.

'ట్రినిటీ'లో ముగిసిన యోగా శిబిరం

కరీంనగర్ స్పోర్ట్స్, సెప్టెంబరు 11 (ఆంధ్రజ్యోతి): జిల్లా కేంద్రంలోని ట్రినిటీ బాలికల జూనియర్ కళాశాలలో మూడు రోజులపాటు నిర్వహించిన యోగా, ధ్యాన్య శిబిరం గురువారం ముగిసింది. కళాశాల విద్యార్థులకు మానసిక ప్రశాంతత, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించి వారు ఒత్తిడిని జయించేందుకు యోగా మాస్టర్ హరీష్ ఆధ్వర్యంలో శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రినిటీ కళాశాల నిర్వహకులు మాట్లాడుతూ విద్యార్థులకు యోగాసనాలు శ్వాస సాధనలు మానసిక ప్రశాంతి కోసం దోహదపడతాయని అన్నారు.

అధ్వాన దారి.. పట్టించుకోరా మరి?

మానకొండూర్, సెప్టెంబరు 11 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కెల్లేడు రోడ్డు గుంతలమయంగా తయారైంది. కరీంనగర్-జమ్మికుంట ప్రధానరహదారి రంగపేట ఎక్స్‌రోడ్డు నుంచి కెల్లేడు గ్రామం నాలుగు కిలోమీటర్ల దూరంలో ఉంటుంది. ఈ గ్రామానికి ప్రత్యేకంగా ఆర్టీసీ బస్సు లేదు. ఈ గ్రామానికి చెందిన ప్రయాణికులు ఆటోల్లో కరీంనగర్‌కు నిత్యం ప్రయాణి స్తుంటారు. వాహనదారులు తమ ద్విచక్రవాహనాలను ఈ ఎక్స్‌రోడ్డు వద్ద పెట్టి కరీంనగర్‌కు ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణిస్తుంటారు. గ్రామానికి సింగిల్ తారు ఉండగా వ్యవసాయదారులు తమ పొలాలను దున్నడానికి కేజ్ వీల్ ట్రాక్టర్లతో రోడ్డుపై వెళ్లడంతో రోడ్డంతా చెడిపోయింది. వర్షాకాలంలో వర్షం నీటికి తారు లేచిపోయి గుంతలు, గుంతలుగా తయారైంది. ఆ గుంతల్లో నీరు నిలిచి ప్రయాణించడానికి ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు గుంతలను పూడ్చివేయించాలని గ్రామస్థులు కోరుతున్నారు.



గుంతలతో అధ్వానంగా ఉన్న కెల్లేడు రోడ్డు

ఉపాధ్యాయులకు సన్మానం

తిమ్మాపూర్, సెప్టెంబరు 11 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ఎల్ఎండీ కాలనీలో గల డైట్‌లో ఉపాధ్యాయుల దినోత్సవం సందర్భంగా మండలంలో బెస్ట్ టీచర్ అవార్డులకు ఎంపికైన ఉపాధ్యాయులకు సన్మానం నిర్వహించారు. ఉపాధ్యాయులకు డైట్‌కళాశాల ప్రిన్సిపాల్ శ్రీరామ్ మొండయ్య, మండల విద్యాధికారి శ్రీని వాస్ ఉపాధ్యాయులను సన్మానించారు. పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, జిల్లా పరిషత్ ఉపాధ్యాయులు, మోడల్ స్కూల్ ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

భారతీయ సంస్కృతిని ప్రపంచానికిచాటిన వివేకానంద

గణేశ్‌నగర్, సెప్టెంబరు 11 (ఆంధ్రజ్యోతి): భారతీయ సంస్కృతిని ప్రపంచానికి చాటిన గొప్ప ఆధ్యాత్మికవేత్త స్వామి వివేకానంద అని ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణుడు, రచయిత కెప్టెన్ డాక్టర్ బుర్ర మధుసూదన్‌రెడ్డి అన్నారు. గురువారం పట్టణంలోని జాన్సన్ గ్లోబల్ హైస్కూల్ ఆవరణలో దిగ్విజయ్ దివస్ నిర్వహించారు. వ్యాసరచన పోటీల్లో వివిధ తరగతుల విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు సింహచలం హరికృష్ణ సంతోష్‌రెడ్డి, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

వివేకానందలో అవగాహన సదస్సు

గణేశ్‌నగర్, సెప్టెంబరు 11 (ఆంధ్రజ్యోతి): జిల్లా కేంద్రంలోని వివేకానంద డిగ్రీ, పీజీ కళాశాలలో ధృవ కాలేజ్ ఆఫ్ మేనేజ్‌మెంట్ హైదరాబాద్ వారి సంయుక్త ఆధ్వర్యంలో డిగ్రీ చివరి సంవత్సరం విద్యార్థులకు కెరీర్ గైడెన్స్, కౌన్సెలింగ్‌పై గురువారం అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమానికి అతిథిగా విచ్చేసిన వెంకట్ వావిలాల మాట్లాడుతూ కౌన్సెలింగ్ సెషన్లు విద్యార్థుల విద్య, పరిశ్రమలకు వారధిగా నిలుస్తాయన్నారు. కార్యక్రమంలో రీజినల్ జనరల్ మేనేజర్ పి రంగారెడ్డి, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సీహెచ్ శ్రీనివాస్, వివిధ విభాగాధిపతులు డాక్టర్ ఆర్ గోపికృష్ణ, డాక్టర్ ఎంఏ సలీం, ఏసీవోటీ. సంపత్‌కుమార్, ఏవో బి శ్రావణ్‌కుమార్ పాల్గొన్నారు.